REGD. NO. A. 40 విడిప్రతి 0-2-0 15-2-57 శుక్రవారం

# జమీన్ రైతు

సంపుటి 29 :: మేనేజింగుఎడిటర్ : నెల్లూరు వెంకట్రామానాయుడు :: సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి :: సంచిక 7

# ★ కాంగ్రెస్ జగన్నాథ రథం కదలింది! ★

## 'లెనిన్‌గ్రాడులు' గాంధీనగరులైపోతున్న అపూర్వ దృశ్యాలు

### నాయకుల ప్రబోధంతో ఆంధ్ర తెలంగాణాలలో నవచైతన్యం

ఆంధ్రలో కాంగ్రెస్ జగన్నాథ రథం కదలింది. కాంగ్రెస్ అధ్యక్షుడు విశాఖప్రాంతంలో కాంగ్రెస్ శంఖారావాన్ని పూరించాడు. తెలంగాణా అంతటా పర్యటించాడు.

కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ కృష్ణమాచారి గుంటూరు ప్రాంతంలో ఎలక్షన్ ప్రచారం గావించారు.

ఇక ముఖ్య మంత్రి, రాష్ట్రకాంగ్రెస్ అధ్యక్షుడు, శ్రీ గోపాలరెడ్డి, ఆచార్య రంగా ప్రభృతి నాయకులు వివిధ జిల్లాలలో, నియోజక వర్గాలలో విరామం లేకుండా పర్యటిస్తున్నారు.

అనుదినం పత్రికలలో ప్రధాని నెహ్రూ పండిట్ పంత్ తదితర అగ్ర నాయకుల ప్రబోధాలు వస్తున్నవి. వీటితో చైతన్యవంతులైన ఆంధ్ర ప్రజలలో నవోత్సాహము, కాంగ్రెస్‌ను గెలిపించాలనే పట్టుదల స్పష్టంగా కానవస్తున్నది. నేటి వాతావరణం చూస్తే కాంగ్రెస్‌కు అఖండవిజయం చేకూరగలదనే అభిప్రాయం, ప్రతిపక్షాలు తుడుచుకుపోగలవనే నమ్మకం దృఢంగా కలుగుతున్నది.

తెలంగాణాలో కాంగ్రెస్ ప్రచారం చాల జోరుగా సాగుతున్నది. కమ్యూనిస్టులలో బ్రహ్మాండమైన చీలిక వచ్చింది. వారిని ప్రజలు చేరదీయడంలేదు, ప్రోత్సాహమివ్వడంలేదు. వారుచెప్పే పూకదంపుడు ఉపన్యాసాలు వినడంలేదు. అందులో మంత్రులు ఒకవంక, స్థానిక నాయకులు మరొకవంక ప్రతి గ్రామాన్ని చుట్టుతూ, కాంగ్రెసు ఆధిక్యతను, కమ్యూనిస్టుల బండారాన్ని బయటపెడుతుంటే, వెనుకబడిన ఆ ప్రజలలో నవచైతన్యం వెల్లివిరుస్తున్నది. కాంగ్రెస్ అధ్యక్షుడు ఢేబరు ఉపన్యాసాలు అత్యద్భుతంగా ప్రజల హృదయాలలో నాటుకొంటున్నవి. కాంగ్రెసు భూస్వాములను నిల్పింది అనే విమర్శకు ఢేబర్ చక్కగా సమాధానం చెప్పాడు. "పటాటోపాలతో వెలిగించిన వ్యక్తి, ప్రజల ముందుకు వచ్చి "జేపీ" అంటున్నాడు. మంత్రిత్వంతో మీ ఒత్తిడితో అతను మారిపోయి, క్రొత్త వ్యక్తిగా తయారై, మీకు సేవచేయగలడు" అని ఢేబర్ చెప్పేసరికి కమ్యూనిస్టుల విమర్శ నీళ్ళుగారి పోతున్నది. "ప్రజలమధ్య తిరిగి, వారి బాధలు స్వయంగా చూచి అర్థం చేసుకొని కోల్పోయిన మానవత్వాన్ని పొందేందుకు కాంగ్రెసు టిక్కెట్లు ఇచ్చుట ద్వారా అవకాశం యిస్తున్నాం" అంటే నిజమేననే అభిప్రాయం ప్రజలలో ఏర్పడుతున్నది. "మనదేశంలో ప్రధాని నెహ్రూతో పోటీచేసే అవకాశం సామాన్యపౌరుడికి కూడా వున్నది. ఏ కమ్యూనిస్టు దేశంలోనైనా ఈ అవకాశం వుందా?" అని కాంగ్రెసు అధ్యక్షుడు ప్రశ్నించేసరికి కమ్యూనిస్టుల బండారం బయటపడిపోతున్నది. "మనదేశంలో ఎన్ని పార్టీలైనా ఎన్నికలలో పోటీచేయవచ్చు. కాని రష్యాలో కమ్యూనిస్టుపార్టీకి తప్ప, మరొక పార్టీకి దేనికైనా అవకాశముందా?" అనేటప్పటికి కమ్యూనిస్టుల ప్రజాస్వామ్యం వెల్లడైపోయింది. ఈ విధంగా ఢేబర్ వెనుకబడిన తెలంగాణా ప్రజల కండ్లు తెరిచారు. యదార్థాన్ని గుర్తింప చేశారు. తెలంగాణాలో లోగడ లెనిన్‌గ్రాడులు, స్టాలిన్‌గ్రాడులుగావుండిన గ్రామాలన్నీ యీనాడు గాంధీనగరులుగా, నెహ్రూ గ్రాం లగా మారిపోయాయని పరిశీలకులు చెప్తున్నారు. కమ్యూనిస్టులు ప్రజల దృష్టిలో ఎంత చులకనయ్యారో యీ ఒక్క సంఘటన రుజువుచేస్తుంది. ఇల్లెందుల నియోజక వర్గంలోని మాణిక్యారం గ్రామంలో కమ్యూనిస్టు హస్తంమార్కు అభ్యర్థి మీటింగు పెట్టాడు. హంగేరీలో రష్యాపొట్టన పెట్టుకున్న 25 వేల వ్యక్తులను సంస్మరించి ఉపన్యాసం ప్రారంభించమని ప్రజలు కోరారట. ఆ తర్వాయం ఎన్నికైతే మాకేమిచేస్తావు అని నిలదీసి ప్రశ్నించారట. [illegible] ఆ అభ్యర్థి పలాయనం చిత్తగించాడట. ప్రజలు ఎంత చైతన్యవంతులయ్యారో యీ ఒక్క సంఘటన తెల్పుతుంది. ఇది కాంగ్రెస్ విజయానికి శుభసూచకం. [illegible] తెలంగాణాలో కాంగ్రెసుకు 80 సీట్లు [illegible] వస్తాయని అంచనా వేస్తున్నారు.

ఇక ఆంధ్రలో ప్రచారం చాల [illegible] జరుగుతున్నది. కాంగ్రెస్‌లో ముఠాల ప్రసక్తి లేదు. అన్ని ముఠాలు, అన్ని వర్గాలు ఏకమై, 1955 ఎన్నికలలో వలెనే, కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి పనిచేస్తున్నవి. వ్యక్తులను మరచి, సంస్థను దృష్టిలో పెట్టుకొని ప్రచారం చేస్తున్నారు. ఒంగోలులో కమ్యూనిస్టు అభ్యర్థి కులతత్వం పారలేదు. ఆచార్య రంగా, రఘురామయ్య ప్రభృతులు ఆ నియోజకవర్గంలో పర్యటించి, కాంగ్రెస్ అభ్యర్థిని గెల్పించమని విజ్ఞప్తి చేసి, యీ అపోహకు అస్కారం లేకుండా చేశారు.

తెనాలి, గుంటూరు నియోజకవర్గాలలో కాంగ్రెస్ ముఠాలను రెచ్చగొట్టి లాభం పొందవచ్చునను కొన్న కమ్యూనిస్టులకు ఆశాభంగం కలిగిందట. సంజీవరెడ్డి వర్గంవారు రంగా రఘురామయ్యగార్ల విజయానికి పనిచేస్తున్నారట. [illegible] రాయలసీమలోని తక్కిన నియోజకవర్గాలలో గూడా కాంగ్రెస్ అభ్యర్థుల విజయావకాశాలు రోజురోజుకు ఎక్కువవుతున్నట్లు వార్తలు వస్తున్నవి.

ఈవిధంగా కాంగ్రెస్ విజయరథం సాగిపోతున్నది. ప్రతిపక్షాలు యీ దఫాకూడా యీ జగన్నాథ రథచక్రాలక్రింద నలిగిపోగలవని చెప్పవచ్చు.

---

## ముసుగులో సొగసు తెలుపగలవి

★

ప్యారిస్ బ్యూటీ నైలాన్

* * *

బెంబర్గ్ సిల్కు నైలాన్

* * *

కోపన్‌హేగన్ కలర్ నైలాన్

★



పెండ్లి కార్యాలకు పట్టుచీరెలలో ప్రత్యేక రకాలుగూడ తెచ్చాము.

**రాయవరపు శంకరయ్య అండ్ సన్సు**

[Experts in Silks]

ట్రంకురోడ్డు (Telephone : 130) నెల్లూరు

మార్పు : మార్క్స్ - 1

* * * మిలోవాన్ జీలాస్ చర్చ

# మార్పుచెందుతుండే నేటి ప్రపంచంలో మార్క్సిజం ఏమౌతుంది?

* * * శ్రీ చుండి జగన్నాధం * * *

హంగరీ, తూర్పు యూరప్ దేశాలలో కలిగిన సంక్షోభాన్ని మిలోవాన్ జీలాస్ వర్ణించిన విధం గమనించాము. ఈ సంక్షోభం రాకపూర్వమే, మార్పుచెందుతూవుండే మన ప్రపంచంలో మార్క్సిజం (కమ్యూనిజం) ఏమవుతున్నదనే అంశాన్నిగూర్చి ఆయన సుదీర్ఘంగా చింతనచేసి, తన చింతనను చర్చించాడు. తన ఈ వ్యాసం సూక్ష్మరూపంలో 1956 సెప్టెంబర్ మాసంలో వెల్వడిన 'మాన్ కైండ్' అనే మాసపత్రికలో ఆయన తెలియచేశాడు. ('మాన్ కైండ్' పత్రికకు ప్రధాన సంపాదకులు శ్రీ రామమనోహరలోహియా)

జీలాస్ ఆ వ్యాసాన్ని నేరుగా ఈ పత్రికకు పంపలేకపోయెను. యుగోస్లావియా నుంచి లండన్ వచ్చి, అక్కడనుంచి ఇండియా చేరెను. అనగా, యుగోస్లావియాలోకూడా అధికార వర్గంలో అభిప్రాయభేదంగల వారికి ఎంత స్వేచ్ఛవున్నదీ తెలుస్తున్నది.

ఇక వ్యాసాన్ని పరిశీలింతాము. ఆరంభంలో జీలాస్ ఇట్లనెను: "మార్క్స్ విజ్ఞాని (సైంటిస్టు), ఒక ఆదర్శవాద ప్రచారకుడు. వైజ్ఞానికంగా, సామాజిక శాస్త్రంలో, అర్థశాస్త్రములో కొన్ని ప్రముఖమైన విషయములను ఆయన కనిపెట్టినాడు. ఆదర్శవాద ప్రచారకుడుగా ఆయన ప్రబోధించిన సంగతులు ఆధునిక చరిత్రలో వర్ధిల్లిన అనేక ముఖ్యమైన ఉద్యమాలకు ప్రోత్సాహాన్ని కలిగించినవి. ఆయన విజ్ఞాని అయినందువల్ల ఒక సర్వవ్యాపక తాత్విక విధానాన్ని ప్రబోధించలేదు. ఇదిస్పష్టం. అయితే తాత్వికులదృష్టిలో ఇది బలహీనత కావచ్చును. కాని ఆయన శిష్యులకంటే ఆయనకు [illegible] కలిగింది. శిష్యులంతా ఆదర్శవాద ప్రచారకులుగాని ఆయనవలె విజ్ఞానులుకారు. ప్లెఖనావ్, లాబ్రియోలా, లెనిన్, కాట్‌స్కీ, స్టాలిన్.అంతా ఇంతే. మార్క్స్ ప్రబోధాన్ని ఒక తత్వంగా వ్యాపింపచేయాలనే కాంక్ష వీరికి అత్యధికమైనది. వీరికి వాస్తవంగా తత్వజ్ఞానం ఎంత తక్కువో, అంత ఎక్కువగా మార్క్స్ బోధలోంచి తత్వాన్ని ప్రసరింప చేయవలెననే వుత్సాహం అంత ఎక్కువైనది. దీని పరాకాష్ఠ స్టాలిన్. మార్క్స్ చెప్పింది వేదమన్నారు. మార్గదర్శకుడైన మార్క్స్ అంతా నిర్ణయించాడన్నారు. దానిని ప్రచారం చేయడమే మిగిలిందన్నారు.

"మార్క్స్ కాలంలో ఇటువంటి తత్వం ఒకటి గట్టిగా కావాలనే వాతావరణం లేకుండెను. అందువల్ల ఆయన అట్టి ప్రయత్నం చేయలేదు. మార్క్స్ మిత్రుడు ఎంగెల్సు 'సైన్సు (విజ్ఞానం) వృద్ధిచెంది తత్వాన్ని ముగించింది' అన్నాడు. తాత్వికుడైన ఫ్యూయర్‌బాచ్ సిద్ధాంతాలను వ్యాఖ్యానిస్తూ రచించిన పదకొండవ వ్యాసంలో 'తాత్వికులు ఇంతవరకు లోకరీతిని విప్పిచెప్పినారు. కాని లోకాన్ని మార్పుచేయడం కర్తవ్యం' అని మార్క్స్ స్వయంగా అన్నాడు.

"తన కాలంనాడు విజ్ఞాన వాతావరణం అధికంగా వుండెను గనక దానికి తగినట్లుగా తన సిద్ధాంతాలకు ఒక వైజ్ఞానిక ప్రాతిపదిక వుండవలెనని మార్క్స్ కుతూహలపడెను. ఆయన శిష్యకోటి దానిని బెల్లంకొట్టిన పిండిగా తయారుచేసి, ఆయన కాలానికి చాలా భిన్నమైన కాలంలో ప్రచారం చేశారు.

"యూరప్ లోని సోషలిస్టు ఉద్యమానికి ఒక ఆదర్శ వాదం కావలసివచ్చింది. ఆ సందర్భం వీరి క్రియకు అనుకూలించింది. లేకుంటే గతతార్కిక భౌతికవాదం లేక ఆర్థిక భౌతికవాదం అనే మార్క్సిజం ఏనాడో మాయమై వుండేది. కాని మార్క్స్ ఆర్థిక, సామాజిక రంగాలలో పరిశీలించి వ్రాసిన అంశాలుమాత్రం చిరకాలంమనగలవు. మానవుని మానసం (బుద్ధి) వికసించి, పరిశోధించి తెల్పిన వైజ్ఞానిక సారస్వత ప్రాముఖ్యంగల గొప్ప విశేషాలుగా వాటిని మానవాళి పరిగణించగలదు.

"అందువల్ల మార్క్సిజం,మార్క్సిస్టు తత్వం యొక్క శక్తి దాని సహజమైన అంశంలో లేదు. దాని వైజ్ఞానికాంశంలో లేదు. సామాజిక పరివర్తనకై నడిచిన విప్లవపంథాలతో దానికి సన్నిహిత సంబంధం కలగడంవల్ల అది నిల్చింది. ఈ పంథాలతోపాటుగా లేబర్ వుద్యమం, సమాజంకూడా ఒక భ్రమపడినవి. తమ ప్రచారానికి అనుకూలమైన విధానం దీనికిమించి మరొకటి లేదని అంతా భావించారు. ఇది వారి దృష్టిలో సర్వశక్తివంతమైనది. అయితే అటువంటి పంథాలు (ధోరణులు, వైఖరులు) లేని తావులలో ఈతత్వం యొక్క పలుకుపడి, ప్రాముఖ్యం ఏమంత లేవు (ఉదా:. బ్రిటన్, అమెరికా).

"వైజ్ఞానికంగానైనా మార్క్స్ తత్వంలో పెద్ద విశేషం వున్నట్లులేదు. హెగెల్ బోధ, ఇతర భౌతిక వాదుల బోధలలోనుంచి ఒక పద్ధతి ననుసరించి తీసిన అంశముల ప్రోగే అది. కాని అణచబడిన వర్గాలకు, వాటి వుద్యమాలకు ఈ ఆదర్శవాదం కలిగించిన బలంవల్ల దీనికి యుగ ప్రాధాన్యంవచ్చింది."

లోకంయొక్క మార్పుకు మార్క్స్ సూచించిన మార్గాన్ని చర్చిస్తూ, తరువాత జీలాస్ ఇట్లనెను; "పెట్టుబడిదారీవర్గం, కార్మికవర్గం రెండూ విప్లవకరమైన సంఘర్షణలలో ఒకదానితో ఒకటి తలపడి, చివరకు కాపిటలిస్టు సమాజం పూర్తిగా మారిపోతుందని మార్క్స్ భావించెను. మార్క్స్ కాలంలో దారిద్ర్యం ఒక వంక, ధనరాశి ఇంకోవంక విపరీతంగా పెరిగి అప్పటప్పుడు ఆర్థిక సంక్షోభాలు సమాజంలో కలిగేవి. అందువల్ల, ఆయన ఆవిధంగా భావించడానికి వీలు కలిగింది. కాని అన్ని దేశాలలో విప్లవాలు తప్పవని ఆయన విశ్వసించలేదు. ముఖ్యంగా ప్రజాస్వామిక సంస్థల సాంప్రదాయాలు గల చోట్ల విప్లవాలు రాగలవని ఆయన అనలేదు. హాలండు, బెల్జియం, బ్రిటన్, అమెరికా ఇట్టిదేశాలనికూడా ఆయన ప్రస్తావించెను. అయితే మొత్తం మీద ఆయన సిద్ధాంతీకరించిన విషయాలను బట్టి వాటిలోని సారాంశం విప్లవం తప్పదనే భావన.

"మార్క్స్ విప్పిచెప్పినదానినిబట్టి కాపిటలిస్టు సమాజం వృద్ధి పొందిన ఫలితంగా ఏర్పడగల పరిస్థితులలోనుంచి విప్లవం పుట్టుకొస్తుందని తేలుతుంది. ఆయన తీర్మానంకూడా ఆవిధంగానేవున్నది. అట్టి విప్లవంవచ్చిన తరువాత రాగల సమాజంలో వృద్ధిచెందిన కాపిటలిజంలోకంటే ఎక్కువ స్వేచ్ఛ మానవాళికి లభిస్తుందని ఆయన తెలియచేశాడు. కాపిటలిజమును మార్క్స్ తిరస్కరించినా, అది వృద్ధిపొందిన దశలో వ్యాపించిన మనస్తత్వవైశాల్యాన్ని మార్క్స్ అంగీకరించాడు. దానిలోనుంచే ఆయన ఉద్భవించాడు."

ఈబోధను తన శిష్యకోటి పరంపరాలుగా వ్యాఖ్యానించారు. ఈ అంశాన్ని చర్చిస్తూ జీలాస్ ఇట్లనెను. "మనస్తత్వ వైశాల్యంగల (లిబరల్) కాపిటలిజమును అంతరించిన ఆర్థికస్థాయికి అనగా సోషలిజమునకు తీసుకుపోవడానికి మేలవలంబించేదే మార్క్స్ మార్గం అని సోషల్ డెమొక్రాట్లు (సోషలిస్టులను యూరప్‌లో ఈ పేరుపెట్టి పిలుస్తారు) భావించారు. కాదు, కాదు, విప్లవంవల్లనే పరివర్తన సాధ్యమని కమ్యూనిస్టులన్నారు. రెండువాదాలకూ మార్క్స్ రచనలలో ఆధారంవున్నది. నిజం ఆలోచిస్తే ఈ శిష్యకోటిలోని ఏమతంవారైనప్పటికీ మార్క్స్ మహాశయునికి ప్రాతినిధ్యంవహించే హక్కులేదు. ఎవరికి తోచినట్లువారు తమకెదుర్కొన్న పరిస్థితులలో, మార్పుచెందుతూవుండే పరిస్థితులలో, విభిన్నమైన పరిస్థితులలో ప్రవర్తించారు. దానికి ఆధారంగా మార్క్సిస్టు సూత్రాలను ప్రకటించారు."


మార్క్స్ సూత్రాలననుసరించి వృద్ధికెక్కిన లేబర్ వుద్యమం విచిత్రమైన దారినిబట్టింది. దానినిచర్చిస్తూ జీలాస్ ఇట్లనెను:"కార్మికవర్గం అల్పసంఖ్యాకంగా వున్నతావున, దాని పోరాటంవలన వెంటనే ఆర్థిక రాజకీయ పరిణామాలు విశేషమైనవి కలగనితావున, మార్క్స్‌సూత్రావళిని మరింతగట్టిపరచి, స్థిరీకరించవలెననే తలంపు కలిగింది. ఇంతేగాక, రష్యాలోవలె అసలు ఆర్థికశక్తులు, సామాజిక సంబంధాల పరిస్థితి పరివర్తనకు కేవలం అనుకూలంగా లేనితావున, మార్క్స్‌సూత్రావళిలోని విప్లవకరమైన అంశములను మరింత గట్టిగా స్థిరీకరించి సిద్ధాంతీకరించవలెననే తలంపు కలిగింది.

"జర్మనీలో ఇందుకుభిన్నంగా కథనడిచింది. అక్కడ కలిగిన రాజకీయ, ఆర్థిక అభివృద్ధిననుసరించి సామాజిక పరివర్తనకై విప్లవం అక్కరలేదనిపించింది. అందువల్ల ప్రజాస్వామిక, సంస్కరణ వాదధోరణులకు, వీడివానికి వ్యతిరేకమైన వైఖరికి ఆస్కారం కలిగింది.

"క్రమేణా ఒక పరిణామం కలిగింది. ప్రథమ విధానాన్ని అవలంబించినవారు ప్రకటించే మార్క్స్‌మహాశయుని సూత్రావళిని వల్లెవేయడం జరిగింది. ద్వితీయపంథాను అనుసరిం

—తరువాయి 11వ పేజీలో


## నాణ్యంలేని చౌకరకములుకొని మోసపోకుడు



ఇనుపపెట్టెలు - ఉక్కు బీరువాలు
క్యాష్‌బాక్సులు - ఉక్కు రేకులు
ఇనుప మంచాలు - ఉయ్యెలలు
మొదలగునవి
కొనదలచినప్పుడు
మమ్ములను అడగండి

లల్లూరాం అండ్ కంపెనీ
(స్థాపితం :: 1927)
2/156 బ్రాడ్వే — జి. టి. మద్రాసు-1.



## తమ అభ్యర్థులు స్థానాలన్నీ గెల్చుకున్నా

# ప్రతిపక్షాలు అధికారంలోకి వచ్చే అవకాశమేలేదు!

మనదేశంలో యీసారి జనరల్ ఎలక్షనులో కాంగ్రెసుతో ముఖ్యంగా కమ్యూనిస్టు, ప్రజాసోషలిస్టు, సోషలిస్టు, జనసంఘ్, హిందూమహాసభలు పోటీకి దిగబడ్డాయి. రాష్ట్రాల స్థాయిలో కొన్ని మతతత్వ పక్షాలు వర్గాలుకూడా పోటీచేస్తున్నవి.

### ప్రతిపక్షాల పసలేనివాదం

గతపర్యాయం దేశంలో ఎన్నికల వాతావరణం కాంగ్రెసుకు అనుకూలంగానూ, ప్రతిపక్షాలకు వ్యతిరేకంగా వుండెను. ఈ సారి ఎన్నికల్లో వాతావరణం కాంగ్రెసుకు సుముఖంగాను, ప్రతిపక్షాలకు అననుకూలంగాను వుంటున్నది. అందువల్లనే "మేము అధికారానికి వస్తాం, యిదిచేస్తాం" అని చెప్పడం మానేశారు. 1952 జనరల్ ఎన్నికలనాటి, 1955 ఆంధ్ర శాసనసభా ఎన్నికలనాటి ప్రతిపక్షాల హడావిడి యిప్పుడు కాన్పించడంలేదు. "మేం గెలవనియ్యండి, ఆ తర్వాత మా తడాకా చూపిస్తాం", "బ్రాహ్మణస్త్రీల మెడల మీద నాగలికట్టి దున్నిస్తాం" అంటూ కమ్యూనిస్టుల ఆనాటిఎన్నికల ప్రచారాలు ఈనాడు కనుపించడంలేదు. ఎట్లా ఈ గండం గడిచిబయటపడేది అనుకున్న దినాలు అవి. కాని నాటి ఎన్నికల ఉద్ధృతం నేడులేదు. ఆ ఎన్నికలకు యీ ఎన్నికలకు అసలు పోలికేలేదనుకోండి.

ఈనాటి ప్రతిపక్షాల ఎన్నికల ప్రచారం చప్పగావుంది. ప్రతిపక్షాలు కొత్తప్రచార టెక్నిక్ను కనిపెట్టాయి. కేంద్రంలోను, రాష్ట్రాలలోను కాంగ్రెసుపక్షమే సర్వాధికారం కలిగివుందనీ, పార్లమెంటులోను శాసనసభలలోను ప్రతిపక్షాలకు తగినంతబలం లేనందువల్ల ప్రభుత్వ విధానాల్లోను, కార్యకలాపాల్లోను వున్న లోటుపాట్లను, చెడ్డలను అరికట్టే అవకాశంలేకుండా పోతూవుందనీ, కావున బలమైన ప్రతిపక్షం వుండాలనీ ప్రతిపక్షాల నాయకులు పదేపదే చెబుతున్నారు. ఇదికేవలం పసలేనివాదన.

### జైప్రకాశ్ వింతవాదం

పాలకవర్గపార్టీని సక్రమమార్గంలో నడిపించడానికి బలమైన, ఆరోగ్యకరమైన, బాధ్యతాయుత ప్రతిపక్షమును నిర్మించాలనే తమకు అనుకూలమైనవాదాన్ని బెగ్గాసనైలో మాట్లాడుతూ ప్రజాసోషలిస్టు నాయకుడు శ్రీ జైప్రకాశ్ నారాయణ్ పునరుల్లేఖించాడు. ఇదేమీ కొత్త సిద్ధాంతంకాదు. ఇది సార్వజనీనమైనదే. దీని నెవ్వరూ కాదనడంలేదు. బలమైన ఆరోగ్యకరమైన ప్రతిపక్ష నిర్మాణమును శ్రీ జవహర్‌లాల్ నెహ్రూగారే కొనసాగించాలట. ఇది జైప్రకాశ్ గారి కొత్తవాదం. ఇది విపరీతంగానూ, వింతగానూ వుందికదూ.

ఏ పార్టీ అభివృద్ధికాని, అంతకుముందే ప్రజాస్వామ్య పరిణామంకాని, నిదానంగా జరగవలసిన విషయం. బలవంతంగా సాధించబడేదికాదు. సమర్థవంతమైన ప్రతిపక్షానికి గల అవకాశాలు వాటంతటఅవే బయల్పడవలసివుంది. గాంధీవాని మంత్రించటే నిమిషాలలో కల్పించబడేదికాదు.

ఆరోగ్యకరమైన ప్రతిపక్షం లేకపోవడం, భారతీయ ప్రజాస్వామ్యవ్యవస్థలో పెద్దలోటు అని అంగీకరిస్తాం. కాని ఆలోటును తీర్చడానికి, అప్పుడప్పుడూ నిత్యనైమిత్తిక రాజకీయాల్లోకి దండయాత్ర చేయడంమినహా, జైప్రకాశ్ నారాయణ్ ఏమి కృషిచేశాడని అడుగుతున్నాం. బలమైన ప్రతిపక్షాన్ని నిర్మించమని దేశానికి శ్రీ నెహ్రూకు విజ్ఞప్తి చేసేబదులు, జైప్రకాశ్ నారాయణ్ గారే రంగంలో ప్రవేశించి, తనకున్న హోదాను, పలుకుబడిని, శక్తిసామర్థ్యాలను, పార్టీనిర్మాణప్రజ్ఞను వినియోగపెట్టి తన స్వంత ప్రజాసోషలిస్టుపార్టీకి జీవాన్నిపోసి, దానిని బలమైనప్రతిపక్షంగా నిర్మించవచ్చు కదా. వారట్లాచేయరేమి? ప్రజాసోషలిస్టు పార్టీ దేశంలో బలమైన, ఆరోగ్యకరమైన ప్రతిపక్షంగా రూపొందగలదని ఆశించిన వారికి ఆశాభంగంకలిగింది. మంచి నాయకత్వం, సరైన రాజకీయవ్యూహం లేని కారణాన, ఆపార్టీ చిందరవందర అయిపోయింది. శ్రీ జైప్రకాశ్ తనపార్టీ నాయకత్వాన్ని స్వీకరించడానికి నిరాకరించుటనుబట్టి, దేశ రాజకీయాలపట్ల వారి ఆందోళన అసంగతంగావుంది. తనపార్టీని బలపరచుకొనుటకు

—తరువ 10 వ పేజీలో

- స్టాలిన్ చేసిన ఘోరకృత్యాలను కృశ్చేవ్ లోకానికి వెల్లడించిన తర్వాత; బుల్గానిన్, కృశ్చేవ్, చౌఎన్‌లైలు నెహ్రూ ప్రభుత్వం ఆనతికాలంలో సాధించిన విజయాలను ప్రశంసించిన తర్వాత నైతిక పతనం పొందింది భారత కమ్యూనిస్టుపార్టీ.
- అసంతృప్తులైన కాంగ్రెస్ వాదులతో, నాయకత్వం లేకుండా, ఆశయాల్లో వైరుధ్యంగల కమ్యూనిస్టులతో చేతులు గలుపుటకు సిద్ధపడి, రాజకీయాలలో నిలకడలేనితనాన్ని రుజువుచేసుకొన్నది ప్రజాసోషలిస్టుపార్టీ.
- ఆచరణ దృష్టిలేని, సిద్ధాంతపూర్వక రాజకీయాలతో,తాములేనిచోట్ల ప్రజలు ఎవ్వరికి ఓటుచేయుగూడదని ప్రబోధిస్తూ, స్వల్ప సంఖ్యలో పోటీ చేస్తున్న పార్టీ సోషలిస్టుపార్టీ.
- ఆశయాలు, సిద్ధాంతాలు లేకుండా అవకాశవాదము, అధికార వ్యామోహము కార్యక్రమంగా కలిగి, ఆంధ్రదేశానికంతా ఒక్క పార్లమెంటు స్థానంలో పోటీచేస్తున్న బ్రహ్మాండమైనపార్టీ ప్రజాపార్టీ!
- ఇక కరడుగట్టిన మతవాదులు, స్వార్థపూరితులైన స్వతంత్రులు లెక్కకు మించివున్నారు - యీ పార్టీలు పెట్టిన అభ్యర్థులందరూ గెల్చినా ప్రతిపక్షాలు అధికారానికి వచ్చే అవకాశంలేదు.




తిరస్కరించలేని జన్మ హక్కు...

సామాజానికి చెందిన హోటళ్లు, రెస్టరాంటులు, భోజనశాలలు, టీ, కాఫీ స్టాలులు, అన్ని విధములగు షాపులు, వినోద ప్రదేశాలు, విశ్రాంతి గృహాలు, ధర్మశాలలు, సత్రములు, మొదలైనవాటియందు ప్రవేశించుటకుగల హక్కులను గాని, అట్టిచోట్లవారికి వర్తింపబడే హక్కులను గాని, అన్య జాతికి చెందినవారు, అస్పృశ్యులు అనే కారణంగా ఎవ్వరినీ ఇక ఎవ్వరూ అడ్డుపెట్ట లేరు.

భారతీయ రాజ్యాంగ నిర్మాణము అస్పృశ్యతను నివారించి, దేశంలో ప్రతి వ్యక్తికి సమాన సాంఘిక పౌరసత్వ హక్కులను ప్రసాదించింది

అస్పృశ్యతను నిర్మూలించండి, సమానతను నిలబెట్టండి.

DA. 56/217

## హస్త సాముద్రికము

నీ హస్తముయొక్క ముద్రిత వేసి పంపిన, జీవితము వ్రాసి పంపబడును. మునుపూరు వయస్సు తెలుపవలెను. ప్రశ్నము కూడ తెలుపవలెను. M. O. ద్వారా ప్రశ్నకు రూ. 10/- లు పంపవలయును.

—కరేటి సుందరరామరెడ్డి,
అల్లూరుపాలెం (P.O.) నెల్లూరుజిల్లా.



## జమీన్‌రైతు చందా

| | |
|---|---|
| సంవత్సరానికి | 6-8-0 |
| అర్ధ సంవత్సరానికి | 3-8-0 |
| విడి ప్రతి | 0-2-0 |


## నెల్లూరు డి. ము. కోర్టులో

ఓ. పి. నెం. 41/1956 రు.

క్రిష్ణగిరి సరస్వతీబాయి —పిటీషనరు.
(1) యం. బాలాజీసింగు (2) కె. లక్ష్మణసింగు
(3) కె. కృష్ణసింగు —రెస్పాండెంట్లు.

In the matter of granting a succession certificate to the petitions for the amonnt due to the petiner's late husband K. Narayana Singh under policy No. 104775 of Andhra Insurance Company Masulipatam.

యీ నెంబరు పిటీషనరుభర్తకు ఆంధ్రఇన్సూరెన్సు కంపెనీ, మచిలీపట్నంలో నెం 104775 పాలసీక్రింద రావలసిన రూ. 1030-0-0 లు రాబట్టుకొనుటకు వార్సుసర్టిఫికేటు ఇప్పించవలసినదిగా పిటీషను దాఖలు చేసుకొన్నందుకు ఆక్షేపించదలచినవారు 20-2-57 తేదిన పై కోర్టువారియెదుట పగలు 10 గం॥కు హాజరై తెలుపుకోవలయును. లేనంతట పిటీషను అంగీకరించబడును.

—మహమ్మద్ హైదర్ హుసేన్,
పిటీషనరు అడ్వకేట్.

## అమలాపురం సబ్ కోర్టులో

S. C. 18 of 56. E. P. 351 of 56.

గారపాటి గంగరాజు —వాది.
కరుటూరి రాజయ్య అనే రాజారావు వగైరాలు —ప్రతివాదులు.

పై నెంబరు డిక్రీబాకీకి పైకోర్టులో ప్రతివాదుల తా॥ అంకంపాలెం (ఆత్రేయపురం సబ్ రిజిస్ట్రారు) గ్రామం తా॥ ఈనాం పల్లం R. S. నెం 166/2 కులో యె 4-31 ట్లలో యె 2-31 ట్లుకు హద్దులు:- [తూ] కరుటూరి సత్యనారాయణ వగైరాలు [ద] గారపాటి గంగరాజు [ప] L. F. గోడ్డు [ఉ] మురుగు కాల్వ. సదరు హద్దులమధ్యస్థమైన 2-31 లో యె 1-20 ట్లు తా॥ అనిర్ణీతపు 2/3 వంతు యె 1-54 ట్లున్నూ పైకోర్టులో 12-3-1957 తేదిన వేలము కాబడును.

—ముద్దూరి అచ్యుతరామచంద్రమూర్తి,
వాది అడ్వకేటు.


# జమీన్‌రైతు

15—2—57 తేది శుక్రవారం
శ్రీ దుర్ముఖి మాఘ బహుళ పాడ్యమి


## ఎన్నికలు: ఓటర్ల కర్తవ్యం (2)

నేడు వివిధ రాష్ట్రాలలో పోటీల సరళి జూస్తే, కాంగ్రెస్ తప్ప, స్వతంత్రంగా నిలువగలిగిన శక్తి మరే పార్టీకి లేదని తేలిపోయింది. అఖిలభారత స్థాయిలో గుర్తింపబడిన మూడు ప్రతిపక్షాలుగూడా, ఏ రాష్ట్రంలోనూ, ఏ ఒక్కటీ అన్ని స్థానాలకు పోటీచేయుడం లేదు. స్వల్ప సంఖ్యలో అభ్యర్థులను నిల్పినా 'ఎలక్షన్ సర్దుబాట్ల' పద్ధతిలో కమ్యూనిస్టు, ప్రజాసోషలిస్టు వగైరా పార్టీలు పరస్పరం సహకరించుకొని, కాంగ్రెసుతో పోటీకి తలపడుతున్నవి.

ఏ పార్టీ అధికారానికి రావాలన్నా, తన ప్రణాళికను అమలుజరపాలన్నా నిర్దుష్టమైన మెజారిటీ అవసరం. అసలు వున్న స్థానాలలో సాతికసీట్లకుగూడా పోటీ చేయని ప్రతిపక్షాలు, యిక ప్రభుత్వాలను ఏర్పరచడం ఎట్లా సాధ్యపడుతుంది? ప్రణాళికలు అమలుజరపడం ఎట్లా వీలుపడుతుంది? అందువల్ల మంచిబలము, స్థిరమైన కార్యక్రమము, ఉజ్వలమైన చరిత్ర, దేశాభ్యుదయ కార్యాలుఎన్నో అమలుజరిపిన కీర్తిగల కాంగ్రెసును దెబ్బతీస్తే, తర్వాత తాము బలపడవచ్చుననే దురుద్దేశ్యంతో యీ పార్టీలు కాంగ్రెస వ్యతిరేకప్రచారాన్ని చేస్తున్నవేగాని, తాము అధికారానికి రాగలమనే ఆశ వీటిలో ఒక్కదానికీలేదు.

పోనీ, యీనాడు ఎలక్షన్ సర్దుబాట్లు చేసుకుంటున్న యీపార్టీలు, ఎన్నికల అనంతరం ఒకవేళ తాము అత్యధిక సంఖ్య సంపాదించడం జరిగితే, ఐక్యమై ప్రభుత్వాన్ని స్థాపించగలవా అంటే, గతచరిత్ర, అది సాధ్యపడదని చాటుతున్నది. ఇదివరలో తిరువాన్కూరు కొచ్చిన్ రాష్ట్రంలో ఏ పార్టీకి ప్రభుత్వాన్నేర్పరచే కనీస మెజార్టీ లేనప్పుడు, ప్రభుత్వాన్నేర్పరచుటకు ప్రజాసోషలిస్టుపార్టీకి అవకాశమివ్వగా, అది ఎన్నాళ్లో నిల్వలేకపోయింది. ఈనాడు కాంగ్రెస్ మీద దండెత్తుటకు ఏకమౌతున్న ప్రతిపక్షాలు—ముఖ్యంగా కమ్యూనిస్టుపార్టీ—ఆనాడు ప్రజాసోషలిస్టు ప్రభుత్వంతో ఎందుకు సహకరించగూడదు? ఈ నాడు కేరళరాష్ట్రంలో ప్రజాసోషలిస్టులు, కరుడుగట్టిన మతపార్టీయైన ముస్లింలీగుతో చేతులు కలిపింది. ఎన్నికల అనంతరం ప్రభుత్వం ఏర్పరచవలసివస్తే, యివి రెండు అప్పుడు ఏకం కాగలవా? అట్లనే యితర రాష్ట్రాలలోగూడా మత, కుల, భూస్వాముల పార్టీలతోగూడా అభ్యుదయకరమైనవని చెప్పుకునే యీ పార్టీలు ఎలక్షన్ ఒప్పందాలు చేసుకొన్నవి. కలగూరగంపగా కలుస్తున్న యీ పక్షాలు ఎన్నికలయిపోయిన తర్వాత సమష్టి కార్యక్రమంతో ప్రభుత్వాన్నేర్పరచి ప్రజల ముందు నిలబడగలవా? నిలబడలేవని ఘంటాపథంగా చెప్పవచ్చు.


కమ్యూనిస్టుపార్టీకి — ప్రజాసోషలిస్టుపార్టీకి ఎందులోను పొత్తుకుదరదు. ఇండియాలో కమ్యూనిస్టు వ్యతిరేక ఉద్యమానికి ప్రజాసోషలిస్టుపార్టీ నాయకత్వం వహిస్తున్నది. కమ్యూనిస్టు వ్యతిరేక సారస్వతాన్ని ప్రజలకు అందజేయుటకు యీ పార్టీ ఒకప్రత్యేక సంస్థనుగూడా నడుపుతున్నది. అలాంటప్పుడు యివి రెండూ ఈనాడు ఏకమవుతున్నవంటే, ఎన్నికలలో ప్రజలను మోసంచేయడం తప్ప అన్యంగాదు. అతివాదపార్టీలుగా చలామణీ అవుతుండే యీపార్టీలు, మతకులతత్వ పార్టీలతోగూడా చేతులు గలపడం మరొక వంచన. ఇవి ఏనాడూ ఏకంగాలేవు.

ఇక కార్యక్రమానికొస్తే, యీ ప్రతిపక్షాలలో ప్రతిఒక్కటీ నెహ్రూప్రభుత్వ విధానాలను సమర్థిస్తున్నవే. నెహ్రూ విదేశాంగ విధానాన్ని స్థూలంగా అన్నిపార్టీలు బలపరుస్తున్నవి. ఇక యివి వ్యతిరేకించేదేమిటి? వీరి ప్రత్యేకతేమిటి? ఏమీలేదు. అధికార పిపాస, పదవీ వ్యామోహమూ తప్ప వీరు కాంగ్రెసును వ్యతిరేకించుటకు వేరొక కారణం కనుపించదు. ఈ దురాలోచనతోనే వీరు ఎలక్షన్ సర్దుబాట్లతో కాంగ్రెసును వ్యతిరేకిస్తున్నారు.

ఏ విషయంలోనూ సామ్యంలేని, ఎప్పుడూ ఐక్యం కాలేని యీ పార్టీల తాత్కాలిక సర్దుబాట్లకు, ప్రచారాలకు మోసపోయి ప్రజలు యీ పార్టీలకు ఓట్లిస్తే, జరుగబోయే ఫలితం స్థిరమైన ప్రభుత్వం ఏర్పడక పోవడం, రెండవ పంచవర్ష ప్రణాళిక మూలబడడం జరిగి, దేశంలో అరాచక పరిస్థితులు ఏర్పడగలవు. ఈ పరిస్థితులను ఏ భారతీయుడు, తెలిసిగూడా, ఆహ్వానించడని మా విశ్వాసం.

కావున దేశంలో సుస్థిర ప్రభుత్వాన్ని ఏర్పరచ గలిగిన బలము; సమర్థంగా పరిపాలన చేయగల, విదేశాలలో ఖ్యాతిని సంపాదించిన నెహ్రూనాయకత్వము; స్వరాజ్యం వచ్చిన మూడు సంవత్సరాలకే దేశపునర్నిర్మాణానికి పంచవర్ష ప్రణాళికలు తలపెట్టి, అమలు జరుపుతున్న కీర్తిగల; వీటన్నిటికిమించి గాంధీజీలాంటివారి నాయకత్వంలో ప్రసిద్ధమైన కాంగ్రెసు సంస్థ నిల్పిన అభ్యర్థులకే ఓట్లిచ్చి, ప్రజాస్వామ్యం కల్గించిన ఈ అవకాశాన్ని సద్వినియోగంచేయవలసిందిగా విజ్ఞప్తిచేస్తున్నాము.


## నారసింహ లేహ్యం




బంగారుతోచేసినది. మేహము, నిస్సత్తువ, శుక్లనష్టం, అతిమూత్రమును హరించి బలమును వీర్యవృద్ధిని కలిగించును.

20 రో॥ డబ్బీ రు. 3-4-0 లు, పోస్టేజి రు. 1-1-0 లు. మా క్యాటలాగు ఉచితం.

పి. సి. ఏ. అండ్ కో.,
ఆయుర్వేదసమాజం. పెరిదేపి. నెల్లూరుజిల్లా


# పల్లెలు

## కలువాయిచెర్లో శవం

కలువాయి చెరువు నీటిపైన 12 తేది సుమారు 15 సంవత్సరాల వయస్సుగల పిల్లవాని శవం తేలివుండినది. నీలిరంగుచొక్కా తొడుగుకొని వున్నాడు. శరీరం పూడుకొన్నందున గుర్తుదిక్కలేదు. గ్రామమునసబు శవాన్ని సైటుకుతీయించి, పోలీసుకు రిపోర్టు చేసినాడు.

చింతలపాలెం. —సి. గురునాథరావు

* * *

## వెంకటగిరి

10 తేది డిస్ట్రిక్టుపంచాయితీ ఆఫీసరు శ్రీ ఆర్. కృష్ణమూర్తిగారి అధ్యక్షతన జరిగిన తాలూకా పంచాయితీ అధ్యక్షుల సమావేశంలో లోకల్ లైబ్రరీ అథారిటీకి శ్రీ మల్లు వెంకటరమణారెడ్డిగారు (జయంపు) సభ్యులుగా ఎన్నుకోబడ్డారు. తాలూకాపంచాయితీల సంఘానికి శ్రీ ఆర్. రామానాయుడుగారు అధ్యక్షులుగ, పెలికంటి ఆదిరెడ్డిగారు ఉపాధ్యక్షులుగా, బండి నరసారెడ్డిగారు కార్యదర్శిగా, మన్నెమాల రమణారెడ్డిగారు సహాయ కార్యదర్శిగా, సర్దె పోలిరెడ్డిగారు కోశాధిపతిగా; అంపల్లి రాజగోపాలరావు, మన్నారు సోమునాయుడు, గోవి వెంకటసుబ్బానాయుడు, పోలంరెడ్డి శివారెడ్డి, పుల్లూరు రాఘవరెడ్డి, ఎద్దుల వెంకటరెడ్డిగారలు కార్యవర్గసభ్యులుగా ఎన్నుకోబడ్డారు.

—సి. రామకృష్ణయ్య

* * *

## రాపూరు కరణాలు

10 తేది పొదలకూరులో జరిగిన గ్రామ కరణముల సమావేశంలో, తాలూకా సంఘాన్ని ఏర్పాటుచేయుటకు తీర్మానించబడింది. సమావేశానికి శ్రీ వెన్నెలకంటి అప్పారావుగారు అధ్యక్షత వహించారు. గ్రామ మునసబుకు కరణముకుమస్తా, తాబేదారు అని మాన్యువల్లోవున్న మాటలను తొలగించాలని; గ్రామసాకర్లను ఆయాగ్రామాల పని బాహుళ్యమునుబట్టి కరణముకు పంచియిచ్చి, వారి జీతాలను కరణమే ప్రత్యేక బిల్లుద్వారా ట్రెజరీనుండి తెప్పించియిచ్చే అవకాశం కలుగజేయాలని; కరణాలకు రూ 100 లతో జీతం ప్రారంభించాలని; కరణమువద్ద పనిచేసే సాకర్లకు 50 రూపాయలతో ప్రారంభించాలని; కరణీకమును విరమించుకొను కరణముకు తన వారసును నిర్ణయించుకొను హక్కు వుండాలని; కరణాలసంఘాన్ని ప్రభుత్వం గుర్తించాలని తీర్మానించబడింది. తాలూకా సంఘానికి శ్రీ పులికొల్లు రాఘవయ్యగారిని అధ్యక్షులుగా, వల్లూరు వెంకటసుబ్బయ్యగారిని కార్యదర్శిగా; కలిచెడు శంకరయ్య, బోరుగడ్డ వెంకటసుబ్బయ్య, కలిమిలి వెంకటరమణయ్యగారలను కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. —ఓ. వి.

* * *

## దర్శి సమావేశం

తాలూకా పంచాయితీ అధ్యక్షుల సమావేశం 9 తేదీ జరిగింది. లోకల్ లైబ్రరీ అథారిటీకి, జిల్లా భారత్ సేవక్ సమాజ్ కన్వీనరు శ్రీ రావిపాటి మహానందగారు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. కమ్యూనిస్టులు పోటీ పెట్టాలని చూచారుగాని, పిలుపుకు విరమించుకున్నారు. ఎన్నిక అనంతరం విద్యార్థి కాంగ్రెస్ వారు మహానందను సన్మానించారు.

—ఓ. వి.


## వధూవరులను అలంకరించండి

* * * * * * * *

వారి అలంకారముకొఱకు మేము శ్రమపడి, పట్టులోను, మిల్లులోను, సిల్కులోను, నేతలోను అన్ని రకాల వస్త్రాలుతెచ్చియున్నాము. దయచేసి విచ్చేయండి.

తమరాకకు ఎదురుచూచు !

# రాయపప్పు జగన్నాథం

(శ్రీ శేష — ఆంధ్రబ్యాంకు ఎదుట)

ట్రంకురోడ్డు — నెల్లూరు

# 'నీవా - నేనా' - కేరళరాష్ట్రంలో పోటీల పరిస్థితి

## త్రిముఖ, బహుముఖ పోటీల మధ్య కాంగ్రెస్ విజయం ఖాయం

### — వివిధ రాష్ట్రాలలో పోటీల సరళి —

ఎన్నికల కమీషన్ నాలుగు పార్టీలను అఖిలభారత, జాతీయ పక్షాలుగా నిర్ణయించినది. అవియివి:— భారత జాతీయ కాంగ్రెసు, ప్రజాసోషలిస్టుపార్టీ, కమ్యూనిస్టుపార్టీ, జనసంఘం. ఈ జాతీయపక్షాలలో, కాంగ్రెసుకు - కాడికట్టియున్న ఎడ్లజత, ప్రజాసోషలిస్టు పార్టీకి - గుడిసె, కమ్యూనిస్టుపార్టీకి - కంకులు కొడవలి, జనసంఘమునకు - దీపము ఎన్నికల చిహ్నాలుగా కేటాయించబడినవి. ఇవిగాక పదకొండు రాష్ట్ర పార్టీలుగా గుర్తించబడినవి. వాటిలో పి. డి. యఫ్., సోషలిస్టుపార్టీ, ప్రజాపార్టీలు మూడు ఆంధ్రప్రదేశ్ లో పోటీచేస్తున్నవి. పి. డి. యఫ్. కు - మానవ హస్తం, సోషలిస్టుపార్టీకి - వృక్షము, ప్రజాపార్టీకి ఉదయభానుడు ఎలక్షన్ చిహ్నాలుగా కేటాయించబడినవి.

ఎలక్షన్ సమీపిస్తున్నది. పట్టుమని పది రోజులైనా లేవు. ఎన్నికల హడావిడి, ప్రచారపు పుష్పతం యిప్పుడిప్పుడే కానవస్తున్నవి. కాంగ్రెసు పక్షాన శ్రీ జవహర్ లాల్ నెహ్రూ, గోవిందవల్లభ్ పంత్, కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ధేబర్, లాల్ బహదూర్ శాస్త్రి, ఇందిరాగాంధి, మొరార్జీదేశాయి గారలు ఎలక్షన్ ప్రచార కార్యక్రమంలో సంపూర్ణంగా నిమగ్నమైయున్నారు. అట్లనే ప్రతిపక్షాల నాయకులుకూడ తీవ్రంగా ప్రచారం కొనసాగిస్తున్నారు.

గతవారం వివిధరాష్ట్రాలలో మొత్తం ఎంతమంది నామినేషన్ వేశారో తెలియజేశాము. యిప్పుడు ఏఏపార్టీలు ఎన్నెన్ని స్థానాలు పోటీచేస్తున్నదీ, ఆయా రాష్ట్రాలలో ఎన్నికల పరిస్థితి వివరాలను యీ దిగువయిస్తున్నాము.

#### పార్టీలవారీ పోటీల సరళి

కాంగ్రెసుమాత్రం నాలుగు స్థానాలలో మినహా (కృపలానీ, ఏ. కె. గోపాలన్, త్రిదిబ్ చౌదరి, రామ్మనోహరలోహియా పోటీపెట్టలేదు.) దేశంలో అన్ని లోక్ సభ, శాసనసభల స్థానాలకు పోటీచేస్తున్నది. కాగా ప్రతిపక్షాలు తమకు బలమున్నదనుకున్న కొన్ని స్థానాలలోమాత్రమే పోటీచేస్తున్నవి. కమ్యూనిస్టులు, ప్రజాసోషలిస్టులు, యిరువురూ ఉత్తరప్రదేశ్, బీహార్, కేరళలో తీవ్రంగా పోటీచేస్తున్నారు. కమ్యూనిస్టులు, పశ్చిమ బెంగాల్, కేరళలో మెజారిటీ సంపాదించేందుకు ప్రయత్నిస్తున్నారు. ప్రజాసోషలిస్టులు తమకు మైసూరు, మధ్యప్రదేశ్ లలో అధిక స్థానాలు రాగలవని ఆశిస్తున్నారు. జనసంఘం దేశంలో నాలుగు రాష్ట్రాలలో పోటీచేయడంలేదు. ముఖ్యంగా పంజాబ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ లలో జనసంఘం తమ బలాన్ని కేంద్రీకరిస్తున్నది.

1951 లో కంటే, యీసారి ఎన్నికలలో కమ్యూనిస్టుపార్టీ, జనసంఘంఎక్కువ స్థానాలలో పోటీచేస్తున్నవి. గత పర్యాయం దేశం మొత్తంపై కమ్యూనిస్టులు లోక్ సభకు 63, శాసనసభలకు 563 స్థానాలలో పోటీచేయగా యీసారి లోక్ సభకు 141 మంది, శాసనసభలకు 750 మంది పోటీచేస్తున్నారు. అట్లే 1951 లో జనసంఘం తరఫున లోక్ సభకు 93 మంది, శాసన సభలకు 717 మంది పోటీచేయగా, యీసారి లోక్ సభకు 125 మందిని, శాసనసభలకు 750 మందిని అభ్యర్థులుగా నిలిపారు. ప్రజాసోషలిస్టులుమాత్రం యీసారి తక్కువస్థానాలలో పోటీచేస్తుండడం గమనార్హం. 1951 లో లోక్ సభకు 250 మంది, శాసనసభలకు 2000 మంది అభ్యర్థులను పోటీ పెట్టగా, యిప్పుడు లోక్ సభకు 180 స్థానాలల్లో, శాసనసభలకు 1328 స్థానాలల్లో ప్రజా సో. పార్టీ అభ్యర్థులు పోటీచేస్తున్నారు.

దీనినిబట్టిచూస్తే దేశంమొత్తంమీద పోటీ చేసే తాహతు, బలం ఒక్క కాంగ్రెసుకే కలదనీ, ఏపార్టీకి ఆపార్టీ కాంగ్రెసును ఎదిరించేశక్తి కలిగిలేదనీ, తాము పోటీచేస్తున్న అభ్యర్థులలో అత్యధికభాగం గెల్చినగాన్నా, ఏపార్టీకూడా అధికారంలోకి రాలేదనీ, మళ్ళీ కాంగ్రెసే అధికారం సంపాదిస్తుందని స్పష్టంగా తేలిపోయింది.

#### రాష్ట్రాలలో పరిస్థితులు

ఏఏ రాష్ట్రాలలో ఎన్నికల పరిస్థితి ఎట్లాగుందో పరిశీలించుదాం. ఇప్పటి పరిస్థితిని చూస్తే పశ్చిమబెంగాల్, కేరళ లలో ఎన్నికల పోటీలు తీవ్రంగా వుండగలవనిపిస్తున్నది. అట్లని యితర రాష్ట్రాలలో పోటీలు లేవని కాదు. కాని అక్కడ కాంగ్రెసును తీవ్రంగా ఎదిరించగలశక్తి ప్రతిపక్షాలకులేదనేదినుస్పష్టం. ముందుపశ్చిమ బెంగాల్ పరిస్థితిని చర్చించుదాం.

#### పశ్చిమ బెంగాలు

పశ్చిమబెంగాల్ అసెంబ్లీకిగల 252 సీట్లకు మొత్తం 1020 మంది అభ్యర్థులు పోటీచేస్తున్నారు. కాంగ్రెసుపార్టీ శాసనసభలోగల 252 స్థానాలలో ఒకదానికి తప్ప తక్కిన్నా అన్నిస్థానాలకు తనఅభ్యర్థులను పోటీపెట్టింది. కాంగ్రెసుకు పోటీగా అయిదు వామపక్షాలు. కమ్యూనిస్టు, ప్ర. సో. పార్టీ, రివల్యూషనరీ సోషలిస్టు, ఫార్వర్డుబ్లాకు కలసి ఐక్యసంఘటనగా ఏర్పడి 220 స్థానాలకు పోటీ పెట్టారు.

—తరువాయి 9 వ పేజీలో



తిరస్కరించలేని జన్మ హక్కు...

అన్య జాతికి చెందినవారు, అస్పృశ్యులు అనే కారణంగా, వైద్యశాలలలోను, విద్యా సంస్థలలోను ఏర్పాటు కావింపబడిన సౌకర్యములకు వారికిగల సమాజ హక్కులను ఇక ఎవ్వరూ నిషేధించలేరు.

ఏ పౌరుడైనా ఒక చోట ఇండ్లను కట్టడము, అద్దెకు ఇవ్వడము, ధర్మోత్సవాలు, సాంఘికోత్సవాలు జరుపడము, ఆచారాలు అనుసరించడము, ప్రత్యేక ఆభరణాలు పెట్టుకోవడము, ఉడుపులు కట్టుకోవడము, పబ్లిక్ ట్రాన్స్పోర్టు బస్సులలో ప్రయాణం చేయడము మొదలైనవాటినుండి నివర్తింపబడలేరు.

భారతీయ రాజ్యాంగ నిర్మాణము అస్పృశ్యతను నివారించి, దేశంలో ప్రతి వ్యక్తికి సమాన సాంఘిక పౌరసత్వ హక్కులను ప్రసాదించింది.

అస్పృశ్యతను నిర్మూలించండి, సమానతను నిలబెట్టండి.

DA 56/217 TG

# ఎలక్షన్ ముచ్చట్లు

* * * చిత్రగుప్తుడు * * *

## నెల్లూరు నియోజకవర్గంలో పూరూరా కాంగ్రెస్ సందేశం

నెల్లూరు నియోజకవర్గ

*** పోలింగు తేదులు ***

| | |
|---|---|
| [illegible] | 25-2-57 |
| [illegible] | 1-3-57 |
| [illegible] | 4-3-57 |
| [illegible] | 7-3-57 |
| [illegible] | 11-3-57 |



### క్రమశిక్షణాచర్య!

### ప్రతిపక్షాల సభ

### వైద్యులకు అవమానం

### రావూరు కోలాహలం

### ఆత్మకూరు సభ

## కాడెద్దులే కాంగ్రెస్ ఎన్నిక చిహ్నం



నెల్లూరు నియోజకవర్గంసాధారణస్థానంలో శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డిగారికి, రిజర్వుడు స్థానానికి శ్రీ అంజనప్ప; మార్కాపురం నియోజకవర్గంలో శ్రీ చేగిరెడ్డి బాలిరెడ్డిగారలకు పైగుర్తుగలపెట్టెలోనే మీ ఓట్లువేయండి

## మార్కాపురం నియోజకవర్గం

# లెనిన్‌గ్రాడు నేరేడుపల్లి, స్టాలిన్‌గ్రాడు తాళ్లూరులలో కాంగ్రెస్ అభ్యర్థికి అఖండ ఆదరాభిమానాలు

మార్కాపురం నియోజకవర్గ

పోలింగు తేదులు

| | |
|---|---|
| దర్శి | 25-2-57 |
| పొదిలి, పల్నాడు | 1-3-57 |
| కనిగిరి, ఎర్రగొండపాలెం | 4-3-57 |
| మార్కాపురం | 11-3-57 |

### తాలూకాకే ఆదర్శం తాళ్లూరు



### కనిగిరి వాతావరణం

### దర్శి, పొదిలి తాలూకాలు

### ఆదర్శ నిర్ణయం

### అసంతృప్తి

### కావలి వ్యతిరేకత

### హరిజన అభ్యర్థి

గూడూరు వార్తలు ****

# నలుగురు దుర్మరణం

## జబ్బుకు తిన్నమందు ఎక్కువై ఒకరు; తిన్న ఆహారం విషంగా పరిణమించి 3గ్గురు మరణం

### మరి ముగ్గురు మరణం

— మా గూడూరు విలేఖరి.

## మదివర్తికొక ఆసుపత్రి కావాలె

# నెల్లూరుముచ్చట్లు

విమర్శకుడు

## రు. 14 వేల గుడియారాల దొంగలింపు

### డాక్టర్ రాజమన్నార్

### శ్రీ గోపాలరెడ్డిగారి కార్యక్రమం

### కలరా మసూచి

## నోటీసు

* * *

ఇందువల్ల యావన్మందికి తెలియజేయడమే మనగా:- నెల్లూరు స్టోనుహౌస్ పేట కాపురస్తులున్నూ మా కక్షిదారున్నూ అగు వింజమూరు వెంకటనరసింహం కుమారుడు వింజమూరు వెంకయ్య తేదీకి 15-11-54 తేదీన వింజమూరు రాఘవయ్య కుమారుడు వెంకయ్య తనతాలూకు నెల్లూరు మూలపేట 20-వ వార్డు పాతడోరు నెం 378 రు, క్రొత్తడోరు నెం 148 రు గల యింటిని రిజిష్టరు సెటల్ మెంటు ద్వారా చెందచేసినాడు. ఆ సెటల్ మెంటును రద్దుచేయుటకు ఆయనకు హక్కులేదు. రద్దుచేయలేదు. 12-12-56 తేదీన సదరు రాఘవయ్య కుమారుడు వెంకయ్య పై సెటల్ మెంటుకు విరుద్ధముగానే ఒక విక్రయపత్రం తనభార్య వీరమ్మ పేరటికి నామకార్థంగాను ప్రతిఫలరహితంగాను వ్రాయించి రిజిష్టరుచేయించి యిచ్చినాడు. సదరు విక్రయపత్రం చెల్లదనిన్నీ, ఆమెకు ఏలాటి పరాధీనం చేయుటకు హక్కు లేదనిన్నీ ఆమెకు నోటీసుఇవ్వడమైనది. ఆమె సదరు నోటీసు జారిచేసుకోలేదు. ఆమెవల్ల సదరు విక్రయపత్రం వుంచుకొన్న రీత్యాగాని, రిజిష్టరుఅరుమానముంచుకున్న రీత్యాగాని ఆడుమానం బాకీ యిచ్చిన యెడలగాని విక్రయం చేయించుకున్న యెడలగాని మా కక్షిదారును బద్ధపర్చరని ఇందువల్ల యావన్మందికి తెలియచేయడ మయినది.

—మల్లవరపు సీతాపతిరావు—అడ్వకేటు.
స్టోనుహౌస్ పేట—నెల్లూరు.

## మదనపల్లె డి॥ ము॥ కోర్టులో

S. C. 544 of 53. R. E. P. 169 of 56.

సై. వెంకటరమణారెడ్డి —డిక్రీహోల్డరు.
మేళ్ళపాకుల పెద్దసుబ్బన్న పుల్లయ్య కుమార్డు సాకీన్, రెడ్డివారిపల్లె - H/o సంగసముద్రము హోబీకాపురము - సుంద్లావారువీధి - మదనపల్లె టౌన్ —జడ్జిమెంటు డెటర్ - (ప్రతివాది.)

పై నెంబరులో జడ్జిమెంటు డెటర్ కు తెలియజేయడమేమనగా:- యీ నెంబరు డిక్రీ బాకీకిగాను డిక్రీహోల్డరు నీ యొక్క స్థావరాస్తిని ఏలమునకు కోరినాడు. సదరు ఏలంవాయిదా స్థిరపరచుటకు 26-2-1957 తేదీకి వాయిదా వేయబడినది. అందువిషయమై నీకు యేమైనా ఆక్షేపణలు వున్నచో పైకోర్టుకు హాజరై తెల్పుకొనేది.

—మహమ్మద్ సుల్తాన్,
డిక్రీహోల్డరు అడ్వకేటు.

## పెనుకొండ డి॥ ము॥ కోర్టులో

O. S. 176 of 52. E. P. 236 of 56.

జన్ని రామప్ప —ట్రాన్సుఫరువాది.
గాజుల నారాయణప్ప వగైరా—ప్రతివాద్లు.

అనంతపురం ప్రీమియర్ చిట్టుఫండు ప్రతివాదియైన పొందిన డిక్రీని ట్రాన్సుఫరువాది మీదకు వరుచేసుకొని అమలుజరుపగా నోటీసుకు తిర్యాలయి 20-3-57 తేదీకి వాయిదా వేయబడినది. I-వ ప్రతివాది సదరు వాయిదాకు హాజరు కానందువలన అతని పరోక్షమందు ఆర్జి తీర్మానించడమగును.

—జి. జానకిరామశర్మ - వకీలు.


## ప్రాచీనము - నవీనము

# హాస్య — రచన, నటన, సంభాషణ

హాస్యం అంటే నవ్వుఅని అర్థం చెప్పాలో వాలో, లేక వేళాకోళంఅని నిర్వచించాలో, కాక భారమైన హృదయాన్ని భావాన్ని ఒక్కసారిగా తేలికచేసుకొని, ఒక అంతస్థులోంచి మరొక అంతస్థులోకిపోవడం అని తాత్పర్యం చేసుకోవాలో, — మనస్తత్వాన్ని బట్టి వుంటుంది. సమాజంమీద వ్యక్తులమీద హాస్యానికున్న ప్రభావమేమిటంటే — వంట పదార్థాలమీద ఉప్పుకున్నంత. ఉప్పులేని చప్పిడి తిండితినడం ఎంతకష్టమో హాస్యంలేని జీవితం లాస్యంలేని బ్రతుకూ అంతే! బరువెక్కిన హృదయాన్ని, శరీరమంతా కంపించే రౌద్రాన్ని, ఒడలు జలదరింపచేసే భీభత్సాన్నీ, ఇట్టేమార్చు చేసి, ఒక్కసారి తేలిక మనస్సుతో, మానవహృదయాల్ని మరొక తీరానికి మోసుకపోగలిగే మహత్తరశక్తి హాస్యంగాక మరేమిటి?

ప్రాచీనకాలంలో హాస్యానికి — కవులు ప్రత్యేకస్థానాన్ని ఇవ్వలేదు. రాజదర్బారులో విదూషకుడు, లేకా రాజుగారికి బావమరిది [ఉత్తచవట], కానా రాజకుమార్త ముఖ్య చెలికత్తె—ఇల్లాంటిపాత్రలద్వారా హాస్యాన్ని పూర్వకవులు ఒకమోతాదులో సాగించారు. సున్నితమైన, సునిశితమైనహాస్యం తెనాలి రామలింగనితో ప్రారంభమైందేమోనని నా ఊహ. పూర్వకాలంలో రచనల్లో గాని, నిత్య సాంఘిక జీవితంలో గాని, హాస్యం ముఖ్య పాత్రవహించలేదు. కాని అధునికకవులు హాస్యానికి ఎంతో ప్రాముఖ్యతనీ ప్రాధాన్యతనీ ఇచ్చారు. ఆనాడు శృంగారానికీ, రౌద్రానికీ, కరుణకూయిచ్చిన ప్రాముఖ్యతకన్న ఈనాడు మనకవులు ఎక్కువే ఇచ్చారని నా ఉద్దేశ్యం. సాంఘికజీవితంలోకూడా బాగా తరచిచూస్తే ఒక్క విషయం బోధపడుతుంది. వర్ణాశ్రమ ధర్మాలు సక్రమంగా సాగుతూ, నెలకు మూడు వర్షములు కురుస్తూ, ప్రజలు ఈతి బాధలు లేకుండా వుంటూ, ధర్మం నాలుగు పాదాలా నడుస్తూవున్నప్పుడు. ఆరోజుల్లో బరువైన ఇతర రసాల్ని పోషించడంలో కవిత్వాన్ని రాశిపోసి పాకంలో నడిపించడంలో ఆశ్చర్యమేముంది? కాని ఈ అధునిక యంత్రయుగంలో నిత్యం సవాలక్ష సమస్యలతో మగ్గిపోయే మానవలోకం సతమతమయిపోతూ, నిముష నిముషానికీ ఒక్కనవ్వు గంభీరంగా గానీ, కడుపుబ్బేలాగ గానీ, పెదిమలు విప్పకుండా గానీ నవ్వగల్గితే ఇంకేం కావాలి? ఇది హాస్యంగాక మరేమిటి? ఆ మాత్రం జీవితంలో విరామం దొరికేలాగ నవ్వించే - ఒక చిన్న పలుకు, ఒక చిన్న చర్య, ఒక చిన్న విన్యాసం, ఒక చిన్న ధరుకు, ఒక చిన్న చలోక్తి ఏమైనా కానివ్వండి, అది హాస్యం కాక మరేటి?

హాస్యం పూర్వకాలంలో ప్రత్యేక రసంగా రూపొందక పోవడానికి కారణం ఆనాటి రచయితలు, నాటి సాంఘికవ్యవస్థాను. ఎంతసేపూ ఊహాసుందరి, ప్రకృతి స్థలాలు, వెన్నెల రాత్రులు, సంయోగం, వియోగం, ఇవే తప్ప ఆనాటి కవులకు కావ్యవస్తువులు మరేమీ కనిపించాయి కావు.

### శ్రీ పేకేటి శివరాం

ఇంకా రాను రానూ హాస్యరచనలో మార్పు - శాస్త్ర పరిశోధనలల్లో ఆటవిక యుగం నుంచి అణుశక్తియుగందాకా వచ్చిన మార్పులాగే మారుతూ వచ్చింది. ఏదో ఒక గంభీరమైన వాక్యం; అందులో బరువైన శ్లేష, ఉందో లేదో తెలియని హాస్యం మనం పీక్కొని ఆనందించాలి. ఆనాడు. అంత మాత్రంచేత పూర్వకవుల్ని దోషులనడంలేదు గాని, ఛందోబద్ధంగా యతిప్రాసలతో, సంస్కృత సమాసాలతో కుస్తీలు పడుతూ వాళ్లుహాస్యానికి సమాజంలో ఒకవిశిష్టస్థానాన్ని సంపాదించలేక పోయారు. రాను రానూ ఇది మార్పుచెందుతూ ఈ నాటికి నిత్య జీవితంలో అతి ముఖ్యమై కూర్చుంది. నవ్వలేక చచ్చేవాళ్లూ, నవ్వి కడుపుబ్బిపోయేవాళ్లూ, ఉన్నారు గాని. ఈనాడు ఇతర రసాలు ప్రదర్శించి ఇబ్బంది పడే వాళ్ళుమాత్రం లేరు. మాట్లాడేప్పుడుకూడా "నవ్వలేక చచ్చాను" అనడం పరిపాటి అయిందీనాడు.

అధునిక యుగంలో చలనచిత్రాలు ప్రబలింతర్వాత, హాస్యానికి చెప్పలేనంత ప్రాముఖ్యత వచ్చింది. హాస్య ప్రధాన చిత్రాలు కావడం ఎక్కువవడం మరొక విశేషం. ఈ హాస్యం కొంత వెకిలిగా, వెలితిగా, వెర్రిగా ఉంటూవున్నా ప్రజా బాహుళ్యం పొత్తిగా బూతుహాస్యాన్ని ఆమోదించే దౌర్భాగ్య దశలో ఉండక నిరాకరించడంవల్ల, సున్నితమైన, సునిశితమైన వ్యంగ్య హాస్యానికే విలువహెచ్చి, గౌరవంలభిస్తోంది. సంభాషణలో గానీ, సన్నివేశాల్లోగానీ మన సినీరచయితలూ, చిత్ర దర్శకులు, నటీనటులూ ఇంకా కృషిచేసి శ్రద్ధవహిస్తే మనకింకా ఉత్తమస్థాయికి చెందిన హాస్యం వస్తుంది. మన రచయితల్లో సంఘటనలలో, హాస్యాన్ని కొల్లగావంచే ముక్కపాటివారూ, సంభాషణల్లో, హాస్యాన్ని సున్నితంగా విసిరే భమిడిపాటివారూ, వ్యక్తుల జీవితాల్లో హాస్యాన్ని గంభీరంగా వర్ణించే శ్రీపాదవారూ, శృంగారంలో హాస్యాన్ని అతిసున్నితంగా, నాజూకుగా రుచిచూపే మునిమాణిక్యంగారూ ఇత్యాదులు ఎందరో ఉన్నారు. సినీ రచయితలలో శ్రీ సముద్రాల, శ్రీ సదాశివబ్రహ్మం, మొదలైన రచయితలు హాస్యాన్ని చక్కని మోతాదులో అందిస్తూనే ఉన్నారు. ఎవరైనా దర్శకులు గానీ, నటులు గానీ హాస్యం అంటే నిర్వచించలేక హాస్యానికి సరైన అర్థం చెప్పలేక, వెకిలిగా బూతుగా హాస్యాన్ని పంచిపెడ్తే అది వాళ్ళ ఖర్మ, మన ఖర్మము. కాని కలకాలంగా ఇది అట్టేసేపు ఉండదు. ఒక్క విసురుతో పోతుంది. జనమూ ఇష్టపడరిపోతారు.

మన చిత్రాల్లో హాస్యానికి సన్నివేశాలు కావాలి. ఆ చక్కని ఘట్టంలోని, హాస్య సంభాషణల్ని ఉత్తమ హాస్యనటుడు తన హావ భావాలలో, కంఠంలోని మార్పులతో, చక్కగా "క్యాష్" చేస్తాడు. హాస్యఘట్టం గాని, హాస్యనటుడుగానీ, డైలాగ్ కానీ నా ఉద్దేశ్యంలో ఎలావుండాలంటే—ఆ విషయంలో అంతానవ్వి ఆనందించి మరచిపోకూడదు. అది నెమరువేసుకొంటూ, ఊహించుకొంటూ, తలపుకు వచ్చినపుడల్లా నవ్వుకొంటూ, పలుగురికీ చెప్పుకొంటూ ఆనందిస్తూ ఉండాలి. ఇట్టి సున్నితమైన వ్యంగ్యహాస్యం చిరస్థాయి. చాలావరకూ ఇంగ్లీషుచిత్రాల్లో "బడ్ ఎబాట్, లూ కాస్టెలో, బాబ్ హోప్, డానీకేయ్ సూచర్, దేనీకే; లారెల్ అండ్ హార్డీలు నటించిన చిత్రాలన్నీ చూస్తూవుంటే హాస్యాన్ని ఎంతఉన్నతస్థాయిలో ప్రదర్శించవచ్చో తెలుస్తుంది. హాస్యం కేవలం ఆనందం నవ్వుకలిగించడమే గాక, సంఘంలో ఒక నైతిక మార్పు తీసుకురావడానికికూడా ఉపయోగపడుతుందని బుజువుచేశాడు ప్రసిద్ధ హాస్య నటుడు చార్లీ చాప్లిన్.

హాస్యం బాగుండాలంటే కథలో సన్నివేశం ఉండాలి. తర్వాత సంభాషణ. ఒక్కొక్కప్పుడు సంభాషణలు లేకపోయినా నటనలో హాస్యం వెల్లివిరిసి ప్రేక్షకుడు మరిచిపోలేనట్టి ఘట్టాలు ఉంటాయి. అవి నటుని ప్రతిభని చాటుతాయి. కాని ఆ ప్రతిభ వెనుక, దాని కవకాశమిచ్చే సరైన వాతావరణం సృష్టించిన ఆ సన్నివేశాన్ని మనం మరచిపోకూడదు. ఉదాహరణకు రెండే దృశ్యాలు ఆ మధ్యవచ్చిన దేనికే - "నాక్ ఆన్ వుడ్" చిత్రంలో ఒక కారులో కూర్చుని అన్నిమరలు నొక్కిలాగి, కారుతో అవస్థపడతాడు కథానాయకుడు. చివరఘట్టంలో ఒక బల్లక్రిందకూర్చుని, అటూ యిటూ కుర్చీలో కూర్చున్న ఇద్దరికాళ్లూ గోకుతూ అద్భుతంగా నవ్విస్తాడు. ప్రేక్షకుడీ ఘట్టాల్ని ఎన్నడూ మరచిపోలేడు. హాల్లో కడుపుబ్బేలాగ నవ్వడమేకాదు, ఇంటికి వచ్చింతర్వాతకూడా జ్ఞాపకం తెచ్చుకొని తెగనవ్వుతాము. ఈ ఘట్టాల్లో నటుడుబాగా నటించాడు. కాని యదార్థానికి మనం విరగబడినవ్వింది ఆ నటన కాదు. ఆ సన్నివేశం అలావుంది. ఆ హాస్యం ఆ సన్నివేశంలో ఆ నటుడేకాదు, ఎవరు చేసినా మనం నవ్వితీరతాము. అందుకే ముఖ్యంగా సన్నివేశంలో పాత్రల ప్రవర్తనలో హాస్యాన్ని చాలా సహజంగా ఉండేలాగ ప్రవేశపెట్టాలి. ఇది చాతకాక శక్తిలేక "మీరు హాస్యనటులుగదా! ఏదో చెయ్యండి" అనిగనక దర్శకులు అడిగితే దాని పర్యవసానం-అంతే.

హాస్యపాత్రలు వికృత్యాలు చేస్తాయి. ప్రేమిస్తాయి. ప్రతి అడదానికి బిడ్డను కనే హక్కువుంది. గొడ్రాలయితే అది దాని పూర్వఖర్మ. కాని పిల్లలులేని ఏడుస్తుంది. అల్లాగే హాస్యపాత్రకికూడా, ప్రేమించాలనీ ఒక ప్రియని కావాలనీ, కనీసం ఒక డ్యూయట్ పాడాలనీ ఉంటుంది. కాని ఆ ప్రేమపాత్రకు సంబంధించి, కథకు దూరంగాక, సన్నివేశాల్ని చెడగొట్టకుండా, సందర్భశుద్ధిగా ఉంటే అప్పుడు ఆ పాత్రకి కాస్త ఆత్మతృప్తి, ప్రజలకూ నవ్వుతుంది. కాని కొన్ని చిత్రాల్లో కొన్ని పాత్రలు ప్రేమను ప్రదర్శించడంచూస్తే గాడిదల సరసం, మాలకూడెంలో పందుల రభస, వర్షాకాలపు మడుగులలోని కప్పల గోదవ,—ఇంక దీనికంతంలేదు. హాస్యం సమాధి. అల్లా వుండగా ప్రేమ వుచాముల్లోకి పోయి, పర్యవసానం

—తరువాత 9 వ పేజీలో


కాకర్ల కామాక్షయ్యగారి పక్షవాతనివారణౌషధం

మా "భువనేశ్వరి" గుళికలు (రిజిష్టర్డు) పక్షవాతం, దుర్వాతం, చెవుడు, తిమ్మిరులను త్వరలో గ్యారంటీగా కుదుర్చును. మా ఫోటో ట్రేడ్ మార్కుగల ఔషధముమాత్రమే వాడుము. వ్యాధి వివరములు తెలుపుడు — యింతకు మించిన ప్రపంచములో లేదు.

ఒక వారమునకు ఔషధము రూ॥ 7/- లు. ప్యాకింగ్ పోస్టేజి వేరు.

"ఆయుర్వేదకేసరి" - "వైద్యవిశారద" "కవిరాజ్" కాకర్ల వెంకటప్పయ్య

పక్షవాతనివారిణి (రిజిష్టర్డు) ఆయుర్వేద ప్రాక్టీషనరు - 2వ, కాకర్లవారివీధి - నెల్లూరు.

# ఎలక్షన్ సన్నాహాలు

(5 వ పేజీ తరువాయి)

ప్రమ్మడి కార్యక్రమాన్ని ప్రకటించారు. అందులో కమ్యూనిస్టుపార్టీ 95 సీట్లకు (గత ఎన్నికలలోకంటె హెచ్చుసీట్లకు) పోటీచేస్తున్నది. ప్రజాసోషలిస్టులు 63 సీట్లకు, ఫార్వర్డుబ్లాక్ మార్క్సిస్టు 26 సీట్లకుపోటీచేస్తున్నారు. చిన్నచిన్న వామపక్షాలు మరొక ఎనిమిది - సోషలిస్టు యూనిటీసెంటర్, బోల్షివిక్కులు, డెమోక్రాటిక్ వాన్ గార్డు, వర్కర్సుపెజంట్సులీగ్, రివల్యూషనరీ కమ్యూనిస్టుపార్టీ, కమ్యూనిస్టులీగ్, బెంగాల్ ఫార్వర్డుబ్లాకు, సాధారణ తంత్రదళ్, పెద్ద వామపక్షాలతో కలియకుండా వేరే ఐక్యసంఘటనను ఏర్పరచుకొని యునైటెడ్ లెఫ్టిస్టుపార్టీలు 100 స్థానాలకు అభ్యర్థులను పెట్టారు. ఇక జనసంఘం హిందూమహాసభ తదితర మితవాద పార్టీలు యునైటెడ్ డెమోక్రాటిక్ పీపుల్సు ఫ్రంటు అనే పేరుతో 64 స్థానాలకు పోటీ పెట్టారు. అందులో జనసంఘం 31 సీట్లకు, హిందూమహాసభ 33 సీట్లకు పోటీచేస్తున్నవి. బెంగాల్లో మంత్రులందరికీ వామపక్షంగట్టి పోటీపెట్టింది.

కాంగ్రెసుతో సమవుజ్జీగా పోటీ యివ్వగలిగేది వామపక్షాల ఐక్య సంఘటన మాత్రమేనని పరిశీలకుల భావం. మిగతా రెండు కూటముల పోటీ అంతగా లెక్కలోకి తీసుకోవలసిన పని లేదనే చెప్పవచ్చు. డాక్టర్ శ్యామప్రసాద్ చనిపోవడంతో పశ్చిమ బెంగాలులో జనసంఘం, హిందూ మహాసభల పలుకుబడి క్షీణించిపోయింది. బెంగాల్‌లో ఎన్నికల పోరాటం హోరాహోరీగా వుండటంమాత్రం ఖాయమంటున్నారు.

## కేరళ

అన్ని రాష్ట్రాలలోకల్ల చిన్నదీ, ఎల్లప్పుడూ సమస్యారాష్ట్రంగా వున్న కేరళలో కాంగ్రెసు, కమ్యూనిస్టు, ప్రజాసోషలిస్టుపార్టీలు అధికారంకోసం:తమయావచ్ఛక్తి నొడ్డుతున్నాయి. ఈ ఎన్నికలు యావద్భారత దృష్టిని ఆకర్షిస్తాయని పి. టి. ఐ. విలేఖరి వ్రాస్తున్నాడు. రెండు సంవత్సరాలక్రితం ఆంధ్రలో ఏర్పడిన క్లిష్ట పరిస్థితే నేడు కేరళలో ఏర్పడిందనీ, ఆనాడు దేశమంతా ఆంధ్రవైపు చూచినట్లే నేడు కేరళ వైపు చూస్తున్నారని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఢేబర్ అన్నారు. 18 పార్లమెంటు స్థానాలకు 50 మంది అభ్యర్థులు, 126 అసెంబ్లీ స్థానాలకు 480 మంది అభ్యర్థులు పోటీచేస్తున్నారు. కాంగ్రెసు 123 స్థానాలకు, కమ్యూనిస్టులు 100 స్థానాలకు, వారు బలపరచే స్వతంత్రులు 12 స్థానాలకు, ప్రజాసోషలిస్టులు 70 స్థానాలకు, ముస్లింలీగ్ ప్రజాసోషలిస్టులతో కలసి 20 స్థానాలకు, ప్రజాసోషలిస్టులు బలపరచే స్వతంత్రులు 10 స్థానాలకు, రివల్యూషనరీ సోషలిస్టుపార్టీ 18 స్థానాలకు పోటీచేస్తున్నారు.

గత ఎన్నికలవలె, యీసారికూడా చాల నియోజకవర్గాలలో నీవా నేనా అన్నట్లు పోటీలుంటాయట. అన్ని పార్టీల ప్రముఖ నాయకులు శాసనసభకు ఎన్నికయ్యే అవకాశముందంటున్నారు. ఈసారికూడ సుస్థిరమైన ప్రభుత్వం ఏర్పడే అ వ కా శా లు లేవనీ, యిప్పటి అంచనాలనుబట్టి కాంగ్రెసుకు 50 స్థానాలు, మిగతా 76 స్థానాలు యితరపార్టీలకు రావచ్చునని టైమ్సు ఆఫ్ ఇండియా విలేఖరి అభిప్రాయం. ముక్కోణపుపోటీలు, నలుగురు ఐదుగురు మధ్య పోటీలున్నందువల్ల, ప్రతిపక్షాల ఓట్లు చీలిపోయే అవకాశమున్నందువల్ల చాలా స్థానాలలో కాంగ్రెసు గెలిచే అవకాశముంది.

## మైసూరు

మైసూరురాష్ట్రంలో కాంగ్రెసుపార్టీతో ఎనిమిదిపార్టీలు పోటీచేస్తున్నవి. ముఖ్యంగా ప్రజాసోషలిస్టుపార్టీ, స్వతంత్రులు ఎక్కువ స్థానాలలో పోటీచేస్తున్నారు. మైసూరు అసెంబ్లీస్థానాలు 208 లో యిప్పటికప్పుడే 8 మంది పోటీలేకుండా గెలుపొందారు. అందులో కాంగ్రెసువారు 7 మంది, స్వతంత్రుడు ఒకరు. మిగతా 200 స్థానాలకు 577 మంది పోటీచేస్తున్నారు. కాంగ్రెసు అన్నిస్థానాలకు పోటీచేస్తున్నది. ప్రజాసోషలిస్టుపార్టీ 80 సీట్లకు, కమ్యూనిస్టులు 20 సీట్లకు, జనసంఘం 23 సీట్లకు, సోషలిస్టుపార్టీ 16 సీట్లకు, లోక్‌సేవాసంఘం 14 సీట్లకు, నిమ్నజాతిసమాఖ్య 4 సీట్లకు, ద్రవిడమున్నేట్ర కజగమ్ బెంగుళూరులో ఒక్కస్థానానికి పోటీచేస్తున్నవి. మిగతా 203 మంది స్వతంత్ర అభ్యర్థులుగా, వారిలో చాలమంది ప్రతిపక్షాల మద్దత్తుతో, పోటీచేస్తున్నారు.

ఈసారి మంత్రి ఏ. బి. షెట్టిగారు పోటీ చేయడంలేదు. మంత్రి శ్రీ కడిదల్ మంజప్ప మినహా మిగతా పదిమంది మంత్రులతో ముఖ్యంగా ప్రజాసోషలిస్టుపార్టీ అభ్యర్థులు పోటీచేస్తున్నారు.

మైసూరు ఎన్నికలపోటీల పరిశీలిస్తే ప్రతిపక్షాలు తమలోతాము పోటీచేసుకోవడం మానుకున్నవి. ఓట్లు చీలిపోకుండా వుండేందుకు సాధ్యమైనంతవరకు ముఖాముఖిగా కాం గ్రె సు తో పో టీ చే స్తు న్న వి. దాదాపు 84 సీట్లలో ముఖాముఖి, 67 ముక్కోణపు, 37 సీట్లలో నల్గురేసిమధ్య పో టీ లు జరుగుతున్నాయి. మైసూరులో కాంగ్రెసుతో ప్రజాసోషలిస్టుపార్టీదే తీవ్రమైన పోటీగా భావించబడుతున్నది.

## ఒరిస్సా

ఒరిస్సా అసెంబ్లీకిగల 140 సీట్లకు మొత్తం 520 మంది అభ్యర్థులు పోటీచేస్తున్నారు. గత జనరల్ ఎన్నికలలోవలెనే కాంగ్రెసుపార్టీకి ప్ర ధా న ప్రతిపక్షంగా గణతంత్రపరిషత్తు పోటీచేస్తున్నది. 140 సీట్లలో ఒ క సీ టు ను కాంగ్రెసు పోటీలేకుండా గెలుచుకున్నది. మిగతా 139 సీట్లకు కాంగ్రెసు అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. గణతంత్రపరిషత్తు 108 సీట్లకు, ప్రజాసోషలిస్టులు 47 సీట్లకు, కమ్యూనిస్టులు 44 సీట్లకు, జార్ఖండ్ పార్టీ 18 సీట్లకు, సోషలిస్టులు 2 సీట్లకు, సోషలిస్టు యూనిటీ సెంటరు ఒకసీటుకు పోటీచేస్తున్నారు. స్వతంత్రులు 162 మంది పోటీచేస్తున్నారు.

మొత్తం 26 సీ ట్ల కు ముఖాముఖిపోటీ జరుగుతున్నది. ముఖ్యమంత్రి హరేకృష్ణమెహతాబ్‌తో గణతంత్ర పరిషత్తు అభ్యర్థి, శ్రీ రాధానాథ్ రాత్‌తో క మ్యూ ని స్టు అభ్యర్థి ముఖాముఖిపోటీ చేస్తున్నారు.

ఈగణతంత్రపరిషత్తుకుమాజీసంస్థానాధిపతులు పాట్నా మ హా రా జా, కలహాంది మహారాజాలు నా య కు లు గా వు న్నా రు. ఈరాష్ట్రంలోకూడా పోటీలు తీవ్రంగానే వుంటున్నాయంటున్నారు.

## పంజాబు

పంజాబులో అసెంబ్లీకిగల 154 సీ ట్ల కు మొత్తం 645 మంది అభ్యర్థులు పోటీచేస్తున్నారు. పోటీలేకుండా కాంగ్రెసు గెలుచుకున్న ఒకసీటుపోను, 153 సీట్లకు కాంగ్రెసు పార్టీ అన్నింటికీ పోటీచేస్తున్నది. కమ్యూనిస్టుపార్టీ 73 సీట్లకు, జనసంఘం 72 స్థానాలకు, ప్రజాసోషలిస్టులు 17 సీట్లకు, సోషలిస్టులు 14 సీట్లకు, షెడ్యూల్ తరగతుల ఫెడరేషన్ 18 సీట్లకు, హిందూమహాసభ ఒకసీటుకు, స్వతంత్రులు 303 మంది పోటీచేస్తున్నారు. ఇవిగాక 22 లోక్‌సభ స్థానాల్లో కమ్యూనిస్టుపార్టీ, 10 స్థానాలకు పోటీ చేస్తున్నది. మరొక నల్గురిని బలపరుస్తున్నది.

కాంగ్రెసు అకాలీదళంతో సాధించుకొన్న ఐక్యత దెబ్బతిన్నది. దాదాపు 60 మంది అకాలీలు తారాసింగ్ ఆశీర్వాదంతో స్వతంత్ర అభ్యర్థులుగా పోటీచేస్తున్నారు. మాస్టర్ తారాసింగ్ మరికొంతమంది మాజీ అకాలీనాయకులు కాంగ్రెసు అభ్యర్థులను వోడించప్రయత్నించడం క్షమించనీయమే కాదు, యిదికేవలం నమ్మకద్రోహం. హిందీ ప్రాంతములో జనసంఘంపోటీ తీవ్రంగావుండగలదంటున్నారు. కమ్యూనిస్టుపార్టీ నిమ్న జాతుల సమాఖ్య. ప్రజాసోషలిస్టుపార్టీ మధ్య సహకారం కుదిరిందనీ, 'వారు పరస్పరం ఎన్నికల సర్దుబాట్లు చేసుకున్నారని తెలుస్తున్నది.

## రాజస్థాన్

రా జ స్థా న్ అసెంబ్లీకిగల 176 సీట్లకు మొత్తం 737 మంది అభ్యర్థులు పోటీచేస్తున్నారు. మొత్తం ఎనిమిది రాజకీయ పక్షాలు పోటీలోవున్నాయి. కాంగ్రెసుపార్టీ అన్ని సీట్లకు పోటీచేస్తున్నది. జనసంఘం 51 సీట్లకు, కమ్యూనిస్టులు 24 సీట్లకు, ప్రజాసోషలిస్టులు 27 సీట్లకు, రామరాజ్య పరిషత్తు 60 సీట్లకు, సోషలిస్టుపార్టీ 8 సీట్లకు, హిందూమహాసభ 3 సీట్లకు, కిసాన్ సభ 5 సీట్లకు, స్వతంత్రులు 383 మంది పోటీచేస్తున్నారు. 42 మంది కాంగ్రెసువాదులు అధికార కాంగ్రెసు పభ్యులతో పోటీచేస్తున్నారు.

## ఉత్తరప్రదేశ్

ఉత్తరప్రదేశ్‌లో అసెంబ్లీకిగల 430 సీట్లలో అయిదింటిని పోటీలేకుండా కాంగ్రెసు పార్టీ గెల్చుకుంది. మిగిలిన 425 సీట్లకు 1872 మంది అభ్యర్థులు పోటీచేస్తున్నారు. కాంగ్రెసు 425, ప్రజాసోషలిస్టులు 301, జనసంఘం 243, కమ్యూనిస్టులు 94, రామరాజ్యపరిషత్తు 31 మంది, స్వతంత్రులు 725 మంది పోటీచేస్తున్నారు. అధికారాన్ని కైవశం చేసుకోవాలని ప్రజాసోషలిస్టులు, జనసంఘం తీవ్రప్రయత్నం చేస్తున్నారుకాని, కాంగ్రెసు అత్యధిక మెజారిటీతో గెలుపొందగలదని పరిశీలకుల భావం.

లోక్ సభకుగల 86 సీట్లకు 323 మంది పోటీచేస్తున్నారు. వీరిలో కాంగ్రెసు 86, ప్రజాసోషలిస్టులు 51, జ న సం ఘం 69, కమ్యూనిస్టులు 9, రామరాజ్యపరిషత్తు 3 సీట్లకు స్వతంత్రులు 102 మంది పోటీచేస్తున్నారు. పదకొండు లోక్ సభసీట్లలో ముఖాముఖీ పోటీ జరుగుతున్నది.

## కాంగ్రెస్‌వాదులపై క్రమశిక్షణచర్య

అధికార కాంగ్రెసుసభ్యులకు వ్య తి రే కంగా పోటీచేస్తున్నవారిపై కాంగ్రెసు ప్రైమారంగు క్రమశిక్షణచర్య తీసుకొంటున్నది. తెలంగాణాలో 15 మంది స్వతంత్రులుగాను, 5 గురు ప్రజాపార్టీ అభ్యర్థులుగాను, మరొకరు పి. యస్. పి. అభ్యర్థిగా పోటీచేస్తున్న కాంగ్రెసు తిరుగుబాటుదారులు సస్పెండు చేయబడ్డారు. బీహారులో 21 మందిని, రాజస్థానులో 42 మందిని, మద్రాసులో 60 మందిని కాంగ్రెస్ నుండి సస్పెండుచేశారు.

---

# హాస్యం

( 8 వ పేజీ తరువాయి)

తోకలు చిరగదెంచాకా పరిణమించడం అతి సామాన్యం.

అందుకే అందరిలాగా హాస్యనటులు కూడా కర్రలుచేసి, పట్టాలుచిగించి, [illegible] పడిచే సుద్రాలలాగా ఉండేదే "హాస్యం"? శుభం. సుఖం. హాస్య రచన సున్నితంగా వ్యంగ్యంగా, కత్తిలేని కొయ్యలాగ, [illegible] కలవని పాలలాగా వుంటేనే జనం మెచ్చేది. అందుకే రచయితలు, నటీనటులు కృషి చేయాలని కోరతాను.

---

# ఇండ్లు ఏలము

## ఏలూరు అ॥ జిల్లాజడ్జి కోర్టులో

O. S. 69 of 54 E. P. 42 of 56.

జాస్తి సుబ్రహ్మణ్యం, సాకిన్, చాటపర్రు. E. D. M. C —ట్రాన్సుఫరుడిక్రీహోల్డరు.

చోడే వరస్వతమ్మ, సాకిన్, ఏలూరు, దక్షిణపువీధి. E. D. M. C —అసలువాది.

(1) చోడే సీతారామసింగు (2) యీ శివకా సింగు (3) యీ వీరసర్వమల్లిఖార్జునసింగు (4) యీ మోహనబలరామసింగు (5) యీ దశరథ సీతారామసింగు. 4, 5 ప్రతివాద్లు (మై॥ గా॥) తండ్రి 3.వ ప్రతివాది, సాకిన్, ఏలూరు అగ్రహారం. E. D. M. C —ప్రతివాద్లు.

ట్రాన్సుఫరు డిక్రీహోల్డరుకిరప్పు పబ్లికేషన్:-

ప్రతివాద్లు తా॥ యీ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని 10-4-57 తేదీ పగలు 11 గంటల లగాయతు పై కోర్టువారివలన వేలము వేయబడును.

— షెడ్యూలు —

(1) పశ్చిమగోదావరిజిల్లా ఏలూరు సబు డి. ఏలూరుబస్తీ 1/A వార్డులోని T. S. 77/5 రు గల స్థలంకు హద్దులు: [తూ] ప్రతివాద్లు తా॥ గోడ అ. 44 [ద] పోర్బరుస్థలం అ. 17 [ప] ప్రతివాదులు తా॥ స్థలం అ. 44 [ఉ] డిటో వారిగోడ. యీ హద్దులమధ్య చ॥ గ॥ 83 లు నివేశన స్థలమున్నూ.

(2) డిటో సబు డి॥ లో చేరిన ఏలూరు మున్సిపల్ 1/A వార్డు T. S. నెం 77 రు రివిజన్ సర్వే నెం 1202 రు పెంకుటి పైకప్పుగల బిల్డింగుకు హద్దులు: [తూ] ప్రతివాద్లు తా॥ స్థలం అ. 44 [ద] పోర్బరుస్థలం అ. 100 [ప] గోడ్డు అ. 39 [ఉ] కోరశిఖ కృష్ణమూర్తిగోడ కొంతవరకు - ప్రతివాదుల తా॥ గోడ కొంతవరకు అ. 91 లు. యీ హ ద్దు ల మ ధ్య చ॥ గ॥ 454—7—36 లు స్థలమున్నూ. ఇందులోని పెంకుటి యిల్లున్నూ. యింటితాలూకు యావత్తు కలప సామానులు.

(3) డిటో సబు డి॥లోని మున్సిపల్ ఏలూరు గ్రామంలోని 1/A వార్డు T. S. 77 రు సర్వే నెం 1202/2 రుకు హద్దులు: [తూ] ప్రతివాద్లు తా॥ స్థలం [ద] పోర్బరుస్థలం [ప] ప్రతివాద్లు తా॥ స్థలం [ఉ] ప్రతివాద్లు తా॥ గోడ. యీ హద్దులుమధ్య చ॥ గ॥ 60 లు స్థలమున్నూ.

వరా: షెడ్యూలుదాఖలా 1 to 3 అయిటములు ఆస్థి ఇప్పుడు మున్సిపల్ రెఖలు ప్రకారము T. S నెం 77/3 రుగా వుండేవున్నందున సదరు ఏకయూను హద్దులు:- [తూ] కూరా రత్తయ్యగారిమిల్లు [ద] పారంబోకు [ప] రోడ్డు [ఉ] కోరశిఖ కృష్ణమూర్తిగోడ. యీ హద్దుల మధ్య చ॥ గ॥ 597—7—36 లు స్థలమున్నూ, ఇందులోవున్న పెంకుటియిల్లు, గడ్డియిల్లు, ఖాళీస్థలము, తల్పులు, ద్వారబంధనములు, ఫలవృక్షములు, గోడలువగైరాలుసహా.

ట్రా॥ డి॥ హో॥ కిమ్మతు రూ. 5000/- లు.

సర్కారుపాట రూ. 6000/- లు.

—కంభం మెట్టు వెంకటసుబ్బారావు,

ట్రా॥ డి॥ హో॥ అడ్వకేటు.

---

## గూడూరు డి॥ ము॥ కోర్టులో

S. C. No. 90 of 1956.

వి. మునివెంకటరామిరెడ్డి —వాది.

సోమపల్లి వెంకట్రామయ్య —ప్రతివాది.

యీ నెంబరు వాజ్యం 21—2—57 తేదీ ప్రతివాదిగాని, వారిపకీలుగాని హాజరై తమ సమాధానం కోర్టువారికి తెలుపుకోవలెను. అట్లు జరుగని యెడల మీ పరోక్షముగా విచారించి తీర్మానించబడును.

—మామిడిపూడి దశరథరామ్,

వాదిఅడ్వకేట్ - గూడూరు.

# కాంగ్రెసుకు ఓటుచేసి దేశాభ్యుదయానికి దోహదమివ్వండి

(3 వ పేజీ తరువాయి)

సిద్ధపడనివ్వక్కె, చీటికీమాటికి ప్రకటనలివ్వడం తగనిపని.

## కాంగ్రెస్‌కూ ప్రతిపక్షాలకు ఆశయాల్లో విభేదాల్లేవు

ఏ పార్టీ ప్రభుత్వం కాని సుస్థిరంగా, విజయవంతంగా కొనసాగాలంటే, ప్రతిపక్షాలు మన దేశాన్నెదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రధానంగా తమ అభిప్రాయాలను ఓటరులకు స్పష్టంగా ఎరుకపరచడం అత్యంతావశ్యకం. అప్పుడే ఓటర్లు పరస్పరం పోటీచేసుకుంటున్న రాజకీయ పక్షాలలో వ్యత్యాసాన్ని చూచి, ఎవరికి ఓటివ్వాలో సులభంగా నిర్ణయించుకుంటారు. ఏ పార్టీకిగాని తమ ప్రధానసిద్ధాంతాలకు తిలోదకాలివ్వకుండా ప్రస్తుతావసరాలకు తగినట్లుగా, జాతీయసమస్యలపట్ల తమ దృక్పథంలోగాని, వాటి పరిష్కారానికి అనువగు ఎత్తుగడలనుసరించుటలోగాని, ఎంతో పొందిక అవసరం. కాని అలాంటిదేదీ, భారతదేశంలోని ప్రతిపక్షాలకు లేకపోవడం విచారకరమైన విషయం.

వాస్తవంలో, ఆశయాల్లోగాని, మూలసూత్రాలలోగాని కాంగ్రెసుపార్టీకి దేశంలోని కొన్ని ముఖ్య ప్రతిపక్షాలకూ, విభేదం అంతగా కానరాదు. అన్నివారలూ సోషలిజం వైపుకే అన్నట్లు అన్నిపార్టీలు సోషలిజం తమలక్ష్యంగా ప్రకటించాయి. వివరాల్లోకి వెళ్లినప్పుడే భిన్నత్వం కనుపిస్తుంది. కాంగ్రెసుకంటే మిన్నయైన, మేలైన కార్యక్రమాన్ని ఏ ప్రతిపక్షమూ యివ్వలేకపోయిందనే చెప్పాలి. స్వరాజ్యంకోసం పోరాడటంవల్లనేమి, దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ నెలకొల్పుటకు అనువగు రాజ్యాంగాన్ని రూపొందించడంవల్లనేమి, సామ్యవాదసరళి సాంఘిక ఆర్థిక విప్లవంకోసం కృషిసల్పుతుండడంవల్లనేమి, నేడు దేశంలో కానవస్తున్న రాజకీయ ఆలోచనాసరళిలో అత్యధిక భాగాన్ని కాంగ్రెసే గుత్తకు తీసుకోవడంతో, యిక ప్రతిపక్షాలకు, ప్రజలను మెప్పించదగిన ఆకర్షణీయమైన కార్యక్రమం ఏదీలేదనే చెప్పవలసియుంది. ఈ విషయంలో కమ్యూనిస్టులు, సోషలిస్టులు బాగా దెబ్బతినిపోయారు. టీ తేయాకు తోటల జాతీయకరణం, విదేశీ పెట్టుబడులను ప్రభుత్వ స్వాధీనం కావాలనేటటువంటి ఏవో చిన్న అనావిక అంశాలలోతప్ప, కాంగ్రెసుకంటే మేలైన కార్యక్రమాన్ని దేశంలోని ప్రతిపక్షాలేవీ యివ్వలేకపోయినవనే విషయాన్ని ఓటర్లు గుర్తించుకోవలసియుంది.

దేశంలో చాల ప్రతిపక్షాలున్నవి. అవి ఎట్లాగూ అధికారానికి రావని తెలిసీ, తాము అధికారానికి వస్తే ఏమి చేయగలవో వివరిస్తూ ఎన్నికల ప్రణాళికను ప్రకటించాయి. వివిధ నియోజకవర్గాలలో అభ్యర్థులను నిలిపాయి. స్వతంత్ర అభ్యర్థులంటూ చాల నియోజకవర్గాలలో పోటీచేస్తున్నారు. ఇక ఆయా పార్టీల పాలసీలు, శక్తిసామర్థ్యాలెటువంటివో క్లుప్తంగా పరిశీలించడం అవసరం.

## కమ్యూనిస్టుపార్టీ

ప్రజాస్వామ్యాన్ని అమలు జరుపుతామంటూ యీసారి కమ్యూనిస్టుపార్టీ ఎన్నికల రంగంలో నిలిచింది. ప్రజాస్వామ్యపక్షాలతో తాము కలసి పనిచేయగలమనికూడా వారు చెప్తున్నారు, బహుశా వారి అభిప్రాయంలో కాంగ్రెసు ప్రజాస్వామ్య పక్షంక్రిందికి రాదు. ప్రజాస్వామ్య సంరక్షకులుగా బాకాలూదే కమ్యూనిస్టులలో ప్రజాస్వామ్యం అంటూ ఒకటుందా? నేతిబీరకాయలో నెయ్యి ఎంతవుందో దేశవాళీ (వాటు) కమ్యూనిజంలో ప్రజాస్వామ్యం అంతేవుంది. అధికారాన్ని కబళిద్దామని పాపం కమ్యూనిస్టులు ఐక్యసంఘటనలు, ఎన్నికలపొత్తులు, ఎన్నికల సర్దుబాట్లు అనే కొత్త ఎత్తులేశారు. ఇవంతా అధికారానికి నిచ్చెనలే కాని, తర్వాత తమతో చేరిన పక్షాలను వెనుక కబళించడానికే ననేది చరిత్ర చెప్పిన గుణపాఠం వుండనే వుంది. అసలు కమ్యూనిస్టులకు ప్రజాస్వామ్యంలో నమ్మకం లేనేలేదు. రక్తపాతంతో కూడిన సాయుధ విప్లవంతో ప్రభుత్వాన్ని వైవశం చేసుకోవడమే వారి లక్ష్యము, సంకల్పము.

కమ్యూనిస్టు సిద్ధాంతాలు అసలు మనదేశానికి సరిపడవు. 19 శతాబ్దంలో నూరేండ్లనాడు యూరపుదేశాలలోని పరిస్థితులనుబట్టి వారి గురువు మార్క్సు వుల్లేఖించిన బూజుపట్టిన సిద్ధాంతాలను వల్లిస్తూ దౌర్జన్యపథంలో అధికారాన్ని సాధించాలని వారు ప్రయత్నించడం శోచనీయం. 1948–50 సం॥ల్లో హింసాకాండద్వారాను, నిన్న మొన్న 1955 లో భారత ప్రజల్ని, వారి సాంప్రదాయాలను, మనస్తత్వాలను సరిగా అర్థంచేసుకోకుండా అధికారంకోసం ప్రయత్నించి ఘోరపరాజయం చెందినకూడా, కమ్యూనిస్టులు ఇంకా మార్క్సు, లెనిన్, స్టాలిన్ భజన చేయడం చూస్తే, నెహ్రూ అన్నట్లు వారికి సొంత తెలివితేటలు శూన్యమని, వారిబుర్ర ఖాళీ అని రుజువు అవుతున్నదికదా? కమ్యూనిస్టులు నిజంగా అధికారానికివస్తే దేశంలో అరాజకంతప్పదు. స్టాలిన్‌పై కృశ్చేవ్ యుద్ధం తరువాత, రష్యానాయకులు బుల్గానిన్ కృశ్చేవ్‌లు, చైనాప్రధాని చౌ–ఎన్‌లై భారతదేశం సాధించిన అభివృద్ధి ప్రశంసించిన తర్వాత నాటు కమ్యూనిస్టులు నైతికపతనం పొందారు. తమ గురువులే తమ వాదాన్ని బలపరచడంలేదు. చాల బలహీనపడ్డారు. తమ బలహీనతను తెలిసికొనే యిప్పుడు వారు ఎన్నికల ఒప్పందాలకు దిగి, ప్రజాస్వామ్య పథంలోనైనా అధికారాన్ని చేజిక్కించుకోవాలని చూస్తున్నారు. ఈ గోముఖ వ్యాఘ్రాలను ప్రజలు ఒకకంట కనిపెట్టివుండడం అవసరం.

## ప్రజాసోషలిస్టుపార్టీ

కాంగ్రెసుపార్టీలోని పెద్దలతో తగాదాపడి అసంతృప్తితో కాంగ్రెసును వీడిపోయిన వారే ప్రజాసోషలిస్టులు. వారికిస్థిరమైన నాయకత్వంలేదు. కార్యక్రమంలేదు. అసలు ప్రజాసోషలిస్టుపార్టీకి కాంగ్రెసుకూ ఆశయాలలో విభేదాలుతక్కువ. తాము అధికారానికివస్తే కాంగ్రెసుకంటే ఎక్కువేదో సాధిస్తామంటున్నారు కాని తిరువాన్కూరు – కొచ్చిన్ రాష్ట్రంలో కొంతకాలం అధికారాన్నిస్తే వీరేమి చిరగబెట్టారు? పరిస్థితిని మరింత పాడుచేశారు. ప్రజాసోషలిస్టులకు ఐక్యం, అవగాహనం ఎక్కువైనది. అందువల్ల ఆశయాలలో ఎంతో వైరుధ్యంగల కమ్యూనిస్టులతో సైతం మైత్రికి సిద్ధపడ్డారంటే వీరికేదో మతి చలించినట్లున్నది. రాజకీయాలలో యింత నిలకడలేని వీరికి ఓట్లు యివ్వడంవల్ల ప్రయోజనంలేదు.

## సోషలిస్టుపార్టీ

నాయకత్వంకోసం ప్రజాసోషలిస్టుపార్టీలో తగాదాపడి డాక్టరు రామమనోహరలోహియా స్థాపించిన పార్టీయిది. ఇది చాల విచిత్రమైనపార్టీ. అసలు డాక్టరు ఒక ఛాందసుడు. వారి రాజకీయాలన్నీ సిద్ధాంతపూర్వకమైనవేకాని, ఆచరణసాధ్యంకానివి. విజయనగరం రాజావంటి మాజీ జమీందారుల, గొప్ప శ్రీమంతుని నాయకత్వాన యీపార్టీ ఏపాటి సోషలిజాన్ని సాధిస్తుందో ఆ సోషలిస్టులకే తెలియాలి. ఈపార్టీ ఎన్నికల సందర్భంలో ఎన్నో విచిత్రమైన విషయాలను చేస్తున్నది. దేశంలో నాటికి నూరుపాళ్లు మద్యనిషేధం వెంటనే ప్రవేశపెట్టాలన్నారు. అయితే గజపతిరాజు దంపతులకు ప్రొహిబిషన్ పెద్దచిక్కేగదా! మరొక విచిత్రం – తమపార్టీ అభ్యర్థులు పోటీచేయనిచోట్ల అసలు ఓటర్లు తమవోట్లను వేయరాదట! నిజంగా ఆ పార్టీ ప్రజాస్వామ్యాన్నే వరిస్తే యిట్టి వింతవైఖరిని అవలంబిస్తుందా! ఏవిషయంలోకానివ్వండి యీపార్టీది నెగటివ్ దృక్పథం. అసలు వీరు పోటీచేస్తున్నస్థానాలే చాలతక్కువ. అవన్నీ గెలుపొందినా, ఏడేండ్లలో అధికారాన్ని హస్తగతం చేసుకోడానికి ఒక మెట్టు ఎక్కినట్లయినా కాదు.

## ప్రజాపార్టీ

ఆంధ్రప్రదేశ్ ఐక్యకాంగ్రెసు శాసనసభాపక్షంలో విభాగమైన పార్టీయిది. గత 1955 ఎన్నికలలో కాంగ్రెసుతోచేరి కమ్యూనిస్టులను ఎదిరించింది. కాని ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గంలో శ్రీ నీలం సంజీవరెడ్డి తమ పార్టీకి ప్రాతినిధ్యం యివ్వలేదని, ఆంధ్రలో జరుగుతున్న ఎన్నికలలో తమపార్టీని సంప్రదించకుండా కాంగ్రెసు అభ్యర్థుల్ని నిర్ణయించిందని, ఈపార్టీ కాంగ్రెసుకు వ్యతిరేకంగా పోటీచేస్తున్నది. దీనిని ఏదో గొప్పరాజకీయ పార్టీ అని భావించడం పొరబాటు. ఈపార్టీకి ప్రత్యేక సిద్ధాంతమూ, ఆశయాలుగల రాజకీయాలేమీ లేవు. ఈ పార్టీ కొందరు వ్యక్తుల కలగాపులగం. అవకాశవాద, అధికార వ్యామోహ రాజకీయాలే యీ పార్టీసొమ్ము. ఎన్నికలకోసమని, యీ పార్టీ వారు ఒక కొత్త ముసుగు వేశారు మొన్ననే. ఈ పార్టీ సర్వోదయ సంఘముయొక్క శాసన విభాగమట! ఈ పార్టీలో ఒక్క సర్వోదయవాదియైనా, గాంధీజీ అనుచరులున్నారేమో చెప్పమనండి. ప్రభుత్వములోగల అవినీతిని పారదోలుట యీ పార్టీ ఎన్నికల లక్ష్యంగా పెట్టుకున్నారు. అసలు వారి నాయకుల జీవిత చరిత్రల పుటలు తిరగవేస్తే అవన్నీ అవినీతి దుర్గంధమయమేకదా!

ఈ పార్టీ కనాకష్టంగా ఆంధ్రలో ఒక్క పార్లమెంటు స్థానంలోను, తెలంగాణాలో 16 అసెంబ్లీస్థానాలలో పోటీచేస్తున్నది. ఒక్కరుకూడా పార్టీసభ్యులులేని తెలంగాణాలో యీ పార్టీ 16 మందిని పోటీకి నిలపడం విచిత్రంగా లేదూ! వీరందరూ ఎవ్వరయ్యా అంటే, కాంగ్రెసును దరఖాస్తు చేసుకొని, కాంగ్రెసుటిక్కెట్టు దొరకని బాటసారులే యీ ప్రజాపార్టీ అభ్యర్థులు. ఈ పార్టీ వ్యవహారంచూస్తే ప్రజలను వంచించడంగా వుంటున్నది. ఇక నెల్లూరు పార్లమెంటుకు పోటీ చేస్తున్న ప్రజాపార్టీ అభ్యర్థివిషయం మేము వేరుగా చెప్పనక్కరలేదు. వారివిషయం అందరికీ తెలిసిన విషయమేగదా.

ఇక ఆంధ్రలో జనసంఘం, హిందూమహాసభ, రామరాజ్యపరిషత్తు, నిమ్మకాలి[illegible] శక్తిలేనటువంటి వాటినిగురించి ప్రస్తావించడం అనవసరం.

## స్వతంత్ర అభ్యర్థులు

దేశంలోను ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్‌లోను ఎన్నికల పోటీదారుల పట్టికనుజూస్తే స్వతంత్ర అభ్యర్థుల సంఖ్యయే చాల ఎక్కువ. అసలు రాజకీయపక్షాల అభ్యర్థుల సంఖ్యకన్న స్వతంత్ర అభ్యర్థుల సంఖ్యయే హెచ్చుగా వుంది. ప్రజాస్వామిక వ్యవస్థలో స్వతంత్ర అభ్యర్థులు కోరదగినవారుకారు. ఎన్నికలలో రాజకీయ పక్షాల మధ్య పోటీజరిగినప్పుడు కొన్ని ప్రత్యేక ఆదర్శాలు విధానాలు ప్రజల ముందుంచగలవు. ప్రజలు తమకు నచ్చిన విధానాలకు, కార్యక్రమాలకు ఓటివ్వగలరు. కాని స్వతంత్ర అభ్యర్థుల విషయంలో యిటువంటి అవకాశంలేదు. వారు ఎప్పుడు ఏపక్షముతో చేరదలో ఎవరికీ తెలియదు. వారు ఏక్రమశిక్షణకు బాధ్యులుకానివారు. మన ప్రతినిధులుగా వెళ్ళి, వారుమనకు ద్రోహంచేసినా, వారిని మనం ప్రశ్నించడానికవీల్లేదు. కాబట్టి శాసనసభ్యులుగాగాని, పార్లమెంటు సభ్యులుగాగాని, వారు ఎక్కువగా వుపయోగపడరు. ఇలాంటి స్వప్రయోజనపరులకు ఓటివ్వడం అనుచితంగదా!

## ప్రతిపక్షాల బలహీనత

ఆరోగ్యకరమైన ప్రతిపక్షం వుండుట అవసరమేకాని ...ప్రజాస్వామ్యంలో విశ్వాసం లేని, నిర్మాణాత్మక కార్యక్రమంలేని కమ్యూనిస్టు, కులతత్వ, మతప్రసక్తిగల ప్రతిపక్షాలకు ఓటివ్వడం మనగోతిని మనం త్రవ్వుకున్నట్లే. కాగా ప్రజాసోషలిస్టుపార్టీ, సోషలిస్టుపార్టీ తదితర ప్రజాస్వామ్య పక్షాలైనా ఏకమై ఒక మంచి ప్రతిపక్షంగా రూపొందితే బాగుండును. కాని అలాంటిదేదీ ప్రస్తుతం కొంతకాలంవరకు జరిగే అవకాశంలేదు. కాంగ్రెసు అన్ని నియోజకవర్గాలలో పోటీచేస్తుండగా, ప్రతిపక్షాలు తమకు బలమున్నదనుకున్న నియోజకవర్గాలలోనే పోటీచేస్తున్నవి. ప్రతిపక్షాలలో ఏ ఒక్క పార్టీగూడ తాము పోటీచేస్తున్న అన్నిస్థానాలలో గెలిచినా స్వంతంగా ఒక సుస్థిర ప్రభుత్వాన్ని నెలకొల్పలేదు. ఒకవేళ అధికార వ్యామోహంతో తమఆశయాలలో ఎంతో వైరుధ్యంగల యీ ప్రతిపక్షాలు కాంగ్రెసును ఓడించాలనే దీక్షతో ఏకమైనా, ఎన్నికలు ముగిసినతర్వాత ఆ ఐక్యత నిలవదని పూర్వం తిరుకొచ్చి సంఘటనలే ఋజువుచేసాయి. అధికార పంపకంలో అవి చీలిపోక తప్పవు. అందువల్ల యీ ప్రతిపక్షాలేమీ అధికారంలోకి రాలేవని స్పష్టమైపోయింది. ఈ విషయాన్నే, యిటీవల కలంబోలో మాట్లాడుతూ కమ్యూనిస్టునాయకుడు శ్రీ ఏ. కె. గోపాలన్, గతవారం కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి అజయకుమార్ ఘోష్ అంగీకరించారు. కావున తిరిగి కాంగ్రెసే అధికారానికి వస్తుందనేది తేలిపోయింది.

## మరి ఓటు ఎవరికి?

రంగంలోని ఆయా రాజకీయపార్టీల విలువను నిర్ణయించేది, తుదకు ఓటర్లే కదా. ఆశేష[illegible] బ్రహ్మాండమైన త్యాగం, శక్తితప్ప, సేవాత్యాగాలు, నెహ్రూ నాయకత్వం కాంగ్రెసుకు వున్న ప్రత్యేకతలు. భారత రాజకీయ రంగాన్ని నెహ్రూగారి కాంగ్రెసు ఆక్రమించియున్నంతకాలం, ఎలక్షనులో కాంగ్రెసును దెబ్బతీయడం ఎవరితరమూకాదు. నెహ్రూవంటి దక్షతగల జాతీయనాయకుడు ప్రతిపక్షాలకు లేకపోవడం గమనార్హం.

కాబట్టి ఓటరులకిది సర్వం, కాంగ్రెసుకు ఓటువేసి, గెలిపించడంవలననే ప్రజాస్వామ్యం సుస్థిరం కాగలదు.

# శ్రీ వేదం వెంకటరాయశాస్త్రి వర్ధంతి

కళాప్రపూర్ణ శ్రీ వేదము వేంకటరాయ శాస్త్రిగారి 25-వ వర్ధంతి మహోత్సవము యీ నెల 2 తేది సాయంత్రం శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డి యం. పి., గారధ్యక్షత న, పురమందిరమున జరిగింది. స్థానికపండితులు, శ్రీ శాస్త్రిగారి శిష్యకోటి, పుర ప్రముఖులు అనేకమంది సభలో పాల్గొనిరి. శ్రీ గుర్రం వేంకటసుబ్బరామయ్య స్వాగత వచనాలతో, యన్. మాలకొండయ్యగారి ప్రార్థనతో కార్యక్రమం ప్రారంభమైంది.

సిమ్మట శ్రీ తూములూరు శివరామయ్య పంతులుగారు శ్రీ శాస్త్రి శతవార్షికోత్సవ సంచికను ఆవిష్కరిస్తూ, ఇది చాల కీర్తి కరమైన విషయమనీ యీ సంచిక వెలువ రించి కార్యనిర్వాహకులు కృతార్థులైరని చెప్పారు. శాస్త్రిగారు సంస్కృత భావలో గట్టివారనీ, సంస్కృత గ్రంథాలకువ్యాఖ్యా టీకల్రాయుటలో వారి ప్రతిభ అనన్యమనీ, వారు గొప్ప నాటకాలు రచించినవారనీ, వారి గ్రంథములే వారి కీర్తి వ్యాపకమునకు కారణములనీ చెప్పారు. ఈ సంచికలో తిరువేంగళా చార్యులు - రామానుజాచార్యుల వుపన్యాసములు శ్రద్ధగా చరించతగిన వనీ, దీని వుత్కృష్టత యింతకంటె ఎక్కువ లేదనీ, యీసంచికద్వారా శాస్త్రిగారి కీర్తి నలుదిశలా వ్యాపించగలదని ఆశిస్తున్నా నన్నారు. శాస్త్రిగారి నాటకములను ప్రద ర్శించి ధనముసేకరించి, వారి వర్ధంతిని గొప్పగా జరపాలని వర్ధమాన సమాజమును కోరిరి.

శ్రీ ధరణికోట వేంకటసుబ్బయ్యగారు శాస్త్రిగారి శతవార్షికోత్సవ సంచికను వెలువరించుటకు జరిగిన ఆలస్యమునకు గల కారణాలను వివరించారు.

శ్రీ వట్టిపల్లి మల్లినాథశర్మ (ఇందుకూరు పేట) గారు శాస్త్రిగారినిగురించి ప్రశంసా శ్లోకములనువ్రాసి సభలో చదివారు.

అధ్యక్షులు శ్రీ బెజవాడ రామచంద్రా రెడ్డిగారు మాట్లాడుచూ, కవులు పండితులు యీ సంచికను చదివి, అందలి సారమును గ్రహించి వుపయోగపెట్టుకోవాలన్నారు. ఈ సంచికను దేశీయభాషల్లోను, ఆంగ్లమున అనువదించి ప్రకటించడం బాగుంటుంద న్నారు. శాస్త్రిగారినాటకాలు, అనువాద ములు, వ్యాఖ్యలు, కథలనుగురించి యేటా వర్ధంత్యుత్సవసభలో విమర్శింపజేయుట అవ సరము, వుపయోగకరమూనన్నారు. శాస్త్రి గారు ఒకప్పుడు ఔచిత్యమును గురించి చక్కగా వుపన్యసించారనీ, వారు తనకు గురువులుకాకపోయినా వారియందు తనకు గురుభావం, భక్తి కలవన్నారు.

శ్రీ కల్లూరుబత్తుని రామిరెడ్డిగారు మాట్లా డుచూ శాస్త్రిగారి నాటకాలలో షేక్స్పి యర్ అనుకరణ(కథలో కథ)వుందనీ,వారిరచన లలో మెకాలే స్టయిల్ గూడ కలదని చెప్పారు.

తర్వాత శ్రీ గుర్రం వేంకటసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ శాస్త్రిగారు ఆంధ్రులలో అర్ధశతాబ్దం సాహిత్యాచార్యులుగా వెలసి నారని, ఆయన పండిత సింహమనీ చెప్పి, తాను సంచికకు వ్రాసిన "శాస్త్రిగారి కవనం" అనే వ్యాసమును సభలో చదివారు.

ఆ సందర్భంలో చతుర్వేదుల రామ చంద్రయ్యగారు, సంస్కృత కళాశాలలో పండితులుగా పనిచేసిన సంస్కృత కళాశాల వేంకటాచారిగారికి స్వర్ణపతక మును బహూకరించారు.

శ్రీమాన్ యన్. రామదాసయ్యం గారు, శాస్త్రిగారు రచించిన "బొబ్బిలి యుద్ధం", "ప్రతాపరుద్రీయం" నాట కాలలోని కొన్ని ఘట్టాలను చదివి విని పించారు.

అధ్యక్షుని ఉపసంహార వాక్యముల అనంతరం, వర్ధమానసమాజ కార్యదర్శి శ్రీ పి. వి. రమణారెడ్డిగారి వందనసమర్ప ణంతో కార్యక్రమం ముగిసింది.

——— —మా. వి.

# మార్పు : మార్క్స్

(2వ పేజీ తరువాయి)

చినవారు మార్క్స్ సామాంతికంగానుండా సత్వరంగా వేరైపోవడం తటస్థించింది. లెనిన్ ఒకదానికి చిహ్నం. బెర్న్ స్టీన్ రెండవదానికి చిహ్నం."

ఇంతేకూ మార్క్స్ తర్వాత లోకంలో కలిగినమార్పు ఎట్టిది? ఆయన తర్వాత కాలంలో కాపిటలిజంఏవిధంగా తయారైనది? ఈ సంగతిచర్చిస్తూ కీలాస్ యిట్లనెను:

"పారిశ్రామిక విప్లవాన్ని పూర్తిచేసుకున్న జర్మనీ. బ్రిటన్, అమెరికాలలో 1870 తర్వాత బ్యాంకింగ్, పరిశ్రమలలోని పెట్టు బడి ఏకమైన తరువాత ఫైనాన్స్ కాపిటల్ అనగా ద్రవ్యప్రధానమైన పూంజీవాదం ఏర్ప డింది. దీనిని క్రమబద్ధంగా హాబ్సన్, హిల్ ఫర్డింగ్ గారలు విప్పిచెప్పినారు.'కాపిటలిజం ఆఖరుదశ సామ్రాజ్యవాదం' అనే గ్రంథంలో లెనిన్ వారి పరిశీలనను ఆధారంచేసుకుని రాజకీయ ప్రాముఖ్యంగల పరిశీలన చేశాడు.

"ఉత్పత్తి విధానంలో వచ్చిన గొప్ప మార్పువలన కలిగిన పరిణామాలు నిజంగా చాలా విస్తారమైనవి. ఉత్పత్తి – మార్కెట్ అధికారాలు ఏకత్రితమయ్యే పద్ధతి పెచ్చుపెరి గింది. ఇటువంటి ఏకైకసంస్థలు ప్రగతిచెందిన దేశాలలో వర్ధిల్లి ప్రపంచాన్ని తమ తమ పలుకుబడులలోకి తెచ్చుకునే ప్రయత్నం చేసినవి.ఇదే ప్రథమమహాయుద్ధానికి కారణం.

"ఈ ప్రగతి చెందిన దేశాలలో ఉత్పత్తి అత్యధికం కావడంవల్లా, వలసదేశాలలోని సంపత్తి, మార్కెట్లు దొరకడంవల్లా కార్మిక పరిస్థితి అమితంగా మారింది. సంస్కరణలకు, పరిస్థితిని సరిపోంచేం చక్కబరచుకొనుటకు పోరాడవలెనని కార్మికావళికి గనిపించింది. ఆ పద్ధతిలో విప్లవవాదశ్యాలకంటే ప్రజాస్వామిక (పార్లమెంటరీ) విధానాలద్వారా పోరాటం సాగించడం వారికి బాగనిపించింది.

"పారిశ్రామికంగా వృద్ధిగాని రష్యావంటి దేశాలలో వేరొకపరిణామం కలిగింది. వాటిని ఒక దంద్వావస్థ ఎదుర్కొన్నది. అవి పారి శ్రామికంగా వృద్ధిగావలెను; కాకపోతే ప్రగతిచెందిన దేశాల ముడిసరుకులకు సప్లయి స్థావరాలుగాను,ఆ దేశాల ఏకైకసంస్థల మార్కె ట్లకు అనువైన స్థలాలుగానూ మారిపోవలెను. ఈ సమస్యను పరిష్కరించటానికి,అనగా పారి శ్రామికంగా దేశాన్ని వృద్ధిచేయుటానికి,ఆయా దేశాలలోని పెట్టుబడిదారులవద్ద శక్తిలేకుం డెను. విప్లవం తప్పదాయెను. దానిని మరొక వర్గం, కార్మికావళి, దాని అగ్రగామి విప్లవ పక్షం చేయవలసివచ్చింది.

"ఈవిధంగా ప్రగతిచెందిన పశ్చిమదేశాల దేశాలమధ్యస్తత్వంగల కాపిటలిజంగల వాతా వరణంలో జన్మించి, పెరిగి, కడకు విప్లవ దృక్పథంగల మార్క్సిజం ప్రాచ్యదేశకర్మవాదా ల్లోనుంచి, రష్యా, చైనాలవైపుకు తిరిగింది. అందువల్లనే పశ్చిమాన లేబర్ ఉద్యమం

సెకండ్ ఇంటర్నేషనల్ అనే పేరుతో సోషల్ డెమాక్రట్ల ఏకత్రితమైన సంస్థ వర్ధిల్లినది. దానిలోనుంచిచీలి, రష్యాలో మూడవ ఇంటర్నేషనల్ ఏర్పడింది. ఇదే ప్రపంచ కమ్యూనిస్టుపార్టీ."

యూరప్‌లో మితవాద, అతివాద భేదాలు రాకముందు ఒక అంతర్జాతీయ సంస్థ వుండెను. అది ప్రథమ (ఫస్టు) ఇంటర్నేషనల్ అను కొండి. అనేక కారణాలవలన అది పనిచేయు డం ఆగిపోయింది. తర్వాత కొంత కాలానికి సోషల్ డెమాక్రట్లంతా (సోషలిస్టులతో) కలిసి ఇంకో సంస్థను నిర్మించారు. అదే సెకండ్, రెండవ, ఇంటర్నేషనల్. అప్పటికి అందరూ సోషల్ డెమాక్రట్లే. వీరిలోనుంచి చీలి మూడవ ఇంటర్నేషనల్ పెట్టినారు.తమ పేరుని మార్చుకుని కమ్యూనిస్టులైనారు.

——— (సశేషం)

# ప్లానింగు కమిటీలలో పంచాయితీలకు ఎక్కువ ప్రాతినిధ్యం

## స్థానికసంస్థల యిన్స్పెక్టరు జనరలుకు విజ్ఞాపన

స్థానికస్వపరిపాలన యిన్స్పెక్టరు జనరల్ శ్రీ రాఘవరెడ్డిగారు గత 25 తేది నెల్లూరు వచ్చిన సందర్భంలో, నెల్లూరుజిల్లా పంచా యితీ అధ్యక్షులసంఘ అధ్యక్షుడు శ్రీ పెళ్ల కూరు రామచంద్రారెడ్డిగారు వారిని కలుసు కొని యీక్రింది విషయాలు వారికి నివేదిం చిరి.

జిల్లా పంచాయితీ ఆఫీసరుకు గజిటెడ్ ర్యాంకు యిచ్చి పంచాయితీ అధ్యక్షుల గౌర వమును కాపాడవలెను.

ప్రతి పంచాయితీ అధ్యక్షునికి ఆయా తాలూకాల డిప్యూటీ పంచాయితీ ఆఫీసర్లు నెలకొకసారినైనా తగు సలహాలనిచ్చి పనులు జరిపించవలెను.

పంచాయితీ గుమస్తాలకు శిక్షణయిచ్చు టకు జిల్లాలో ఒక కేంద్రమును ఏర్పాటుచేయ వలెను.

జిల్లాప్లానింగు కమిటీలో పంచాయితీలకు ఎక్కువ ప్రాతినిధ్యమివ్వవలెను.

స్టాంపు డ్యూటీమీదవచ్చు ఆదాయమును పంచాయితీలకిప్పించి వాటి ఆదాయమును హెచ్చించవలెను.

ఆడిట్, ఇంజనీరింగు సిబ్బందులకయ్యే ఖర్చును ప్రభుత్వమే భరించవలెను.

డబ్బులేని పంచాయితీలకు అవసరమైన పనులు చేయించుకొనుటకు యితరులవద్దనుండి, అప్పుతీసుకొనుటకు అనుమతి యిప్పించవలెను

——— —మా. వి.

కుష్ఠు - బొల్లి
సర్వమేహ పాదలకు
గ్యారంటీ చికిత్స
రెడ్డి & కో
శ్రీ కృష్ణాశ్రమం - (స్థాపితం 1920)
హెడ్ ఆఫీసు: గోపాలపురం తూర్పుగోదావరిజిల్లా
బ్రాంచి: కాపువీధి, నెల్లూరు

మూలవ్యాధి - లూటీలకు
సాటిలేని చికిత్స
* * *
మూలవ్యాధి, లూటీ, వ్రణములు
ఆపరేషన్ లేకుండా మందుతో
స్వల్పకాలములో నెమ్మతి
చేయబడును.
డా॥ ధనంజయునాయుడు
128, శిఖరంవారివీధి,
నెల్లూరు

పసిరికలు -
- కామెర్లు
భయపడ పనిలేదు
*
డాక్టరు సి. రామయ్యంగారు,
రంగనాయకుల పేట – నెల్లూరు.

పక్షవాతమునకు
PARALYSISCURE (Regd.)
(Trade Mark No. 154754)
మా మందు అమోఘంగా పనిచేస్తుంది. ఆ వ్యాధి నుండి మిమ్మల విముక్తి చేస్తుంది. దిగులుపడనక్కరలేదు. వారంమందు 8–12.–0
డా॥ బొమ్మా జితేంద్ర
(బొమ్మా కేశవులు కుమారుడు)
నెల్లూరు

జమీన్‌రైతు చందా

| | |
|---|---|
| సంవత్సరానికి | 6–8–0 |
| అర్ధ సంవత్సరానికి | 3–8–0 |
| విడి ప్రతి | 0–2–0 |

వాత్రుడుగారి బాలసంజీవిని (రిజిస్టర్డ్)
పిల్లల లివర్ అండ్ ప్లీహము వ్యాధులను నివారించును.
డాక్టర్ పిళ్లా పాపయ్యపాత్రుడు అండ్ బ్రదర్స్
19, దక్షిణమాడవీధి - మైలాపూరు . మదరాసు-4. ఫోన్ నెం. 71351 రు.
బ్రాంచి:- 7, సారంగపాణికోవిల తూర్పువీధి - కుంభకోణము.
అన్ని మందులషాపులలోను దొరకును

# పంచాంగం

## శుక్రమౌఢ్యము

మార్చి 6 తేదీ ఫాల్గుణ శుద్ధ పంచమి బుధవారం ప్రాగ్దిశ శుక్రాస్తమయం, మే నెల 19 తేది చైత్ర బహుళ షష్ఠి ఆదివారం పశ్చిమ దిక్ శుక్రోదయం, మార్చి 6 తేది మొదలు మే నెల 19 తేదీవరకు సకల శుభకార్యములు చేయరాదు.

## శుభముహూర్తములు

ఫిబ్రవరి 17,18,20 తేదీలు సుముహూర్త దినములు.

## ఫిబ్రవరి తిధులు

| | | |
|---|---|---|
| 16 శని | విదియ | సా 5-56 గం. వ. |
| 17 ఆది | తదియ | మ 3-45 గం. వ. |
| 18 సోమ | చవితి | మ 1-52 గం. వ. |
| 19 మంగళ | పంచమి | మ 12-20 గం. వ. |
| 20 బుధ | షష్ఠి | మ 11-20 గం. వ. |
| 21 గురు | సప్తమి | ఉ 10-52 గం. వ. |
| 22 శుక్ర | అష్టమి | ఉ 10-50 గం. వ. |

—విష్ణుగద్ద వేంకటేశ్వరశాస్త్రి


## లెక్కల టీచరు కావాలె

నెల్లూరు, శ్రీ కస్తూరిదేవి హైస్కూలులో లెక్కల సహోపాధ్యాయిని, బి.ఏ. అర్హతగల స్త్రీ ఏప్రెలులో బడిమాయుటకు కావలెను. జీతం రు 60+22= రు 82 లు. యివ్వబడును. దరఖాస్తులు—

సెక్రెటరి, శ్రీ కస్తూరిదేవి విద్యాలయ కమిటీ, నెల్లూరుకు పంపుకోవలెను.


# ……స్థిరాస్థి ఏలం……

## నెల్లూరు సబ్ కోర్టులో

Ongole Subcourt O. S. 52 of 55.
E. P. 210 of 56.

గ్రంధి శ్రీమన్నారాయణ—వాది—D.H.R.

(1) చలువాది వెంకట సుబ్బయ్య (2) ఆ గోపాలం (3) ఆ చిన వెంకటసుబ్బారావు వరీఫ్ పూటుమూరి సుబ్బారావు

—ప్రతివాదులు—J D.S.

యీ నెంబరు డిక్రీబాకీ సుమారు రు. 18000/- లకు గాను ప్రతివాదుల తా॥ ఇందుక్రింద వివరించిన షెడ్యూలు దాఖలా స్థిరాస్థి నెల్లూరు జిల్లాకోర్టు ఆవరణములో 25-2-57 తేదీన బహిరంగముగా వేలము వేయబడును.

### ఆస్థి షెడ్యూలు

(1) నెల్లూరు డి. రి. యిలాకా నెల్లూరు స. రి. లో చేరిన నెల్లూరుటౌను 6-వ వార్డు పెద్దవీధి పడమర శ్రేణిలో మున్సిపల్ డోర్ నె 18 గల మిద్దె, పైమిద్దె, పెంకుటియిల్లు, వసారాలుసహా కట్టబడి 22 అంకణములున్ను, దొడ్డిలో వేయబడియుండు జంకురేకుల షెడ్డు సుమారు 10 అంకణములున్ను, యింటిముందర వుండు కొరుడున్ను, ఇందులోని బావిన్ని.

(2) డిటో మున్సిపల్ డోర్ నె 18 గల యింటి పడమర వున్న డి వరసందుకుగాను, వదలిన కాళీస్థలముతోసహా 28 అంకణములు కాళీస్థళమున్ను, ఇందులో జంకురేకుల షెడ్డు 8 అంకణములున్ను, నానాజాతి వృక్షములు.

(3) డిటో గ్రామంలో స్టోనుహౌస్ పేట పీరుభద్రాచారివీధి పడమర పార్శ్యము నెల్లూరు టౌను Bit II సర్వే నె 1576/283 రు A-1 యె 3-86 ట్లు.
నె 1576/283 రు A-2 యె 0-29 ట్లు.

—కల్లు: యె 4-15 ట్లు.

యీనాం టైటిల్ డీడు 69 70, 71 నెంబర్లు యీనాం మెట్టగావుండి యీ నెంబరు C.A.S. సర్వేయందు నె 111/2 రు యె 3-25 ట్లుగా సర్వే కాబడిన నె 10, 11 ల ప్లాటు కాళీస్థలం 99 అంకణములున్ను, యిందుకు సంబంధించిన ప్రహరీగోడలు వగైరాలున్ను.

(4) డిటో నెల్లూరు Bit II స్టోనుహౌస్ పేటలో సులాం అల్లీఖాన్ తోట నె 69 రు యీనాం పట్టా మెట్ట సర్వే నె 1576/281 రు యె 1-96 ట్లు.
నె 1576/282 రు యె 2-36 ట్లు.

—కల్లు: యె 4-32 లో

80 1/16 అంకణములుగల ఖాళీస్థళంలో సమిష్టిన ప్రతివాదులకు హక్కుగల ⅓ భాగమున్ను.

(5) డిటో నెల్లూరు స్టోనుహౌస్ పేటలో డిటో తోట డిటో పట్టా డిటో సర్వే నెంబర్లు యె 4-32 ట్లులో 113 అంకణములు కాళీస్థలమున్ను, ఇందులోని సిమెంటు వరలబావిన్ని, గోడలు వగయిరాలున్ను.

(6) డిటో నెల్లూరు Bit II స్టోనుహౌస్ పేటలో డిటో తోట డిటో పట్టా డిటో సర్వే నెంబర్లుగల యె 4-53 ట్లులో 368½ అంకణములు స్థళమున్ను ఇందులో కట్టబడిన యిండ్లు వగయిరా కట్టడములున్ను.

(7) డిటో నెల్లూరు స్టోనుహౌస్ పేట పెద్దవీధి వెంబడివుండు శివాజీనగర్ పడమర శ్రేణిలో మున్సిపల్ డోర్ నె 40 రు వార్డు నె 6 రు పాత డోర్ నె 132 రు వార్డు నె 5 రు గల మిద్దె 8½ అంకణములున్ను, పైమిద్దెయున్ను, పూరివసారాయున్ను, కాళీస్థళము సుమారు 37½ అంకణములున్ను, ఇందులోని పొంతరాతి చేదుడుబావిన్ని, నానాజాతి వృక్షములున్ను.

(8) డిటో, డిటో నెల్లూరు Bit II స్టోనుహౌస్ పేట పీరుభద్రాచారివీధి పడమర ప్రాంతములో యీనాం టైటిల్ డీడు నె 69, 70, 71 మెట్టగా వుండి C. A. S. నె 111/2 రు, యె 2-85 ట్లుగా వుండిన యిండ్ల ప్లాట్లలో నె 14 రు ప్లాటు 69 అంకణములు కాళీస్థళం. పై యావదాస్తికి సంబంధించిన J. D. S. కు వుండుకున్న సమస్త హక్కులున్ను.

యీ 1 to 8 ఐటంలు ఆస్తి గవర్నమెంటువారికి ప్రతివాదులువుండు ఇన్కంటాక్సు బాపతు బాకీ రూ. 55298-15-0 లకు లోబడి సర్కారుపాట మొత్తం రూ. 7000/- లు.

షరా:. పై 1 to 8 ఐటములయొక్క హద్దులు వగైరా తక్కిన్ని యావత్తు ముందుగా తెలుసుకోవలసినవారు వాది అడ్వకేటు శ్రీ కానుకొల రామారావుపంతులు గారి ఆఫీసులో (కస్తూరిదేవినగర్ - నెల్లూరు) తెల్సుకోవచ్చును.

—కానుకొల రామారావు,
వాది అడ్వకేటు.






Edited, Printed and Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Power Press. 170, Thipparatuvari St. Nellore.